# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


సూర్యాపేట | శనివారం | 03-1-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:352 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## సిక్ లీవ్ అడిగిన ఉద్యోగి...

తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ సిక్ లీవ్ అడిగిన ఓ ఉద్యోగికి తన బాస్ నుంచి ఊహించని అనుభవం ఎదురైంది. అనారోగ్యానికి రుజువుగా లైవ్ లొకేషన్ షేర్ చేయాలని బాస్ డిమాండ్ చేయడంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భారతీయ కార్యాలయాల్లోని పని సంస్కృతి (వర్క్ కల్చర్), ఉద్యోగుల వ్యక్తిగత గోప్యతపై (ప్రైవసీ) ఈ ఘటన మరోసారి చర్చను రేకెత్తించింది.



### శంషాబాద్‌లో కమ్ముకున్న
## పొగమంచు

- విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు
- ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది.



### ఏడాదంతా మూసీ నదిలో నీళ్లు ప్రవహించడానికి
# ప్రణాళికలు సిద్ధం


- నది పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై అధ్యయనం చేశాం
- గుజరాత్ లోని సబర్మతి నది అభివృద్ధి కోసం 60 వేల కుటుంబాలను అక్కడి ప్రభుత్వం తరలించింది
- దిపరివాహాక ప్రాంతాలభివృద్ధిని బీజేపీ ఎన్నికల అజెండాగా మార్చింది
- నది పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరాం
- రెండేళ్లలో గోదావరి జలాలు గండిపేటకు తరలిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి2,(నిజం చెపుతాం)

నది పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై అధ్యయనం చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ శాసనసభలో శుక్రవారం తెలిపారు. లండన్, జపాన్, జర్మనీ, దక్షిణకొరియా, సింగపూర్ లో అధ్యయనం చేశామని పేర్కొన్నారు. గుజరాత్ లోని సబర్మతి నది అభివృద్ధి కోసం 60 వేల కుటుంబాలను అక్కడి ప్రభుత్వం తరలించిందని, ఉత్తర్ ప్రదేశ్ లోని గంగానది ప్రక్షాళన చేసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశారని సీఎం గుర్తు చేశారు. నదిపరివాహాక ప్రాంతాలభివృద్ధిని బీజేపీ ఎన్నికల అజెండాగా మార్చిందన్నారు. నది పరివాహక ప్రాంతాల నిర్వాసితులకు ప్రత్యామ్నాయం కోరామని, నిజాంలు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. నదులు కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా చేశారని, హైదరాబాద్ నగరంలోని మురుగు కాలువలను మూసీ నదికి కలిపారన్నారు. మూసీ నది కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, కలుషిత నీటీ నుంచి తమను కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఏపీలో ప్రారంభమైన కొత్త పట్టాదారు
## పాసుపుస్తకాల పంపిణీ

- నేతల చిత్రాలు లేకుండా రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో ముద్రణ
- రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 22 లక్షల పుస్తకాల పంపిణీ



అమరావతి,జనవరి2,(నిజం చెపుతాం)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం వేళ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. నేతల ఫొటోలు లేకుండా కేవలం ప్రభుత్వ అధికారిక చిహ్నమైన రాజముద్రతో, క్యూఆర్ కోడ్‌తో ఈ కొత్త పాసుపుస్తకాలను ముద్రించారు. భూ రికార్డుల రీసర్వే పూర్తయిన గ్రామాల్లోని సుమారు 22 లక్షల మంది రైతులకు వీటిని అందజేయనున్నారు.

### భారత్ మద్దతు కోరిన
## బలూచ్ ప్రతినిధి

- విదేశాంగ మంత్రి జైశంకర్‌కు బలూచ్ నేత మీర్ యార్ బలూచ్ బహిరంగ లేఖ
- బలూచిస్థాన్‌లో కొద్ది నెలల్లో చైనా సైన్యాన్ని మోహరిస్తారని హెచ్చరిక



జనవరి2,(నిజం చెపుతాం)

పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బలూచ్ మానవ హక్కుల నేత మీర్ యార్ బలూచ్, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ తుది దశకు చేరుకోవడంతో, రాబోయే కొద్ది నెలల్లో బలూచిస్థాన్‌లో చైనా తన సైన్యాన్ని మోహరించే ప్రమాదం ఉందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.



## ఆర్థిక సంక్షోభం

- ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్
- ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం
- వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక

జనవరి2,(నిజం చెపుతాం)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు.

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు

- ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు
- హాల్ టిక్కెట్లు ముందే వాట్సాప్ చేస్తే తప్పులు సరిదిద్దే అవకాశముంటుందని వెల్లడ
- హాల్ టిక్కెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచన

హైదరాబాద్,జనవరి2,(నిజం చెపుతాం)

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల హాల్ టిక్కెట్లను వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి.


## కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లకు గ్రీన్ సిగ్నల్

- ఏళ్ల తరబడి నిలిచిపోయిన పనులను ప్రారంభించిన జీహెచ్ఎంసీ
- రెండు దశల్లో రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యం
- రూ.826 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం

హైదరాబాద్,జనవరి2,(నిజం చెపుతాం)



హైదరాబాద్ నగరంలోని కాసు బ్రహ్మానందరెడ్డి (కేబీఆర్) పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధించి ఏళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ వివాదాస్పద ప్రాజెక్టుకు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్జీటీ నుంచి అనుమతులు లభించాయి



### కలకలం రేపుతున్న...
## మావోయిస్టు పార్టీ లేఖ..

చర్ల జనవరి 2(నిజం చెపుతాం

) మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మడవి హిడ్మా ఎన్కౌంటర్ భద్రాది కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు నల్లపు దుర్గాప్రసాద్ ప్రమేయం ఉందని మావోయిస్టు పార్టీ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు ఈ ఈ లేఖ కలకలం రేపుతోంది. చర్ల మండలం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆసుపత్రికి తరలింపు కోసం ప్రయత్నం చేసి పోలీసులకు పట్టించి అతనిపై ఉన్న అతనిపై ఉన్న రివార్డు నగదును కాజేసేందుకు ప్రయత్నించినట్లు లేఖలో పేర్కొన్నారు ఈ మధ్యకాలంలో మా పార్టీ హతమార్చిన కాంట్రాక్టర్ మావోయిస్టు పార్టీని మోసం చేసి మా పార్టీకి ద్రోహం చేసినాడు

# ఇది ముమ్మాటికీ కుట్రే

- సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడిన హరీశ్ రావు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు
- నల్లమల సాగర్ విషయంలో ఏపీకి మేలు చేస్తున్నారని విమర్శలు
- ఉమ్మడి కమిటీ ఏర్పాటులో తెలంగాణకు నష్టం జరిగిందని వ్యాఖ్య



హైదరాబాద్,జనవరి2,(నిజం చెపుతాం)

నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. బనకచర్ల ముప్పును ముందుగా పసిగట్టింది బీఆర్ఎస్ పార్టీయేనని, తాము 'ముల్లుకర్ర'తో కాదు 'బల్లెం'తో పొడిస్తే తప్ప ఈ ప్రభుత్వం నిద్రలేవలేదని ఆయన ధ్వజమెత్తారు. అనేక ప్రెస్ మీట్లు పెట్టి హెచ్చరించినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.తమ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణతో సమావేశం ఏర్పాటు చేసిందని హరీశ్ రావు తెలిపారు. "మేము వద్దని ఎంతగా వారించినా రేవంత్ రెడ్డి ఢిల్లీ సమావేశానికి వెళ్లారు. బనకచర్ల అంశం ఎజెండాలో లేదని మొదట బుకాయించారు. కానీ, మేము ఎజెండాను బయటపెట్టి వాస్తవాలను బట్టబయలు చేశాం. ఆ తర్వాత ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా బనకచర్లపై చర్చ జరిగిందని, కమిటీ వేశారని చెప్పడంతో రేవంత్ రెడ్డి అబద్ధం బట్టబయలైంది" అని హరీశ్ వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాల్లో తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక వాటాను దెబ్బతీసేందుకు చంద్రబాబు కుట్ర పన్నారని ఆరోపించారు.2025 జూలై 16న రేవంత్, చంద్రబాబు మధ్య కుదిరిన అంగీకారం ప్రకారమే నీటి వాటాల పంపిణీకి కేంద్ర జలశక్తి శాఖ కమిటీని ఖరారు చేసిందని హరీశ్ రావు పేర్కొన్నారు.

### లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత
# బర్సే దేవా

- మావోయిస్టు ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ
- తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయి బర్సే దేవా
- మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా లొంగుబాటు
- బార్సే దేవా లొంగిపోవడం భద్రతా దళాలకు ఒక పెద్ద వ్యూహాత్మక విజయం



హైదరాబాద్,జనవరి2,(నిజం చెపుతాం)

మావోయిస్టు ఉద్యమానికి మరో కీలక ఎదురుదెబ్బగా భావిస్తున్న ఒక పరిణామంలో, మావోయిస్టుల అత్యంత ప్రమాదకరమైన సైనిక విభాగంగా పరిగణించబడే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) అగ్రనేత బర్సే దేవా తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా శుక్రవారం లొంగిపోయారు.

## రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుని యొక్క బాధ్యత

**- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 02 (నిజం చెపుతాం)లిజిల్లా ఎస్పీ జి జానకి షర్మిల జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు%--%2026 సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల ఆర్ టి ఓ దుర్గా ప్రసాద్ అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,రవాణా శాఖ అధికారులు కలిసి వాల్ పోస్టర్ను జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 01.01.2026 నుండి 31.01.2026 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూరోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంలేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వాహనదారుడు, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోతవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖతో పాటు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో నెల రోజుల పాటు విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహనదారులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఆవిష్కరణలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు,అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి (ఆర్టీవో) దుర్గా ప్రసాద్,అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, ఆసిఫ్,అక్షయ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 02 (నిజం చెపుతాం ప్రతినిధి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని, నిరుద్యోగ యువతి యువకులకు, అందించే ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు దరఖాస్తులు స్వీకరిస్తునట్లు న్యాక్ ఏ డి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు, ల్యాండ్ సర్వేయర్, సూపర్ వైజర్, స్టోర్ కీపర్, కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 20 లోగ దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు, 98665-65156, 83286-22455 నంబర్లకు సంప్రదించాలని సూసించారు.

## బాలవికాస వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులను సన్మానించిన సర్పంచ్

నేరడిగొండ జనవరి 02 (నిజం న్యూస్, ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామంలో గల బాలవికాస వాటర్ ప్లాంట్ కమిటీ నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ చైర్మన్ గా చంద్ర సోమ్ రావు, క్యాషియర్ గా పోట్టవతి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా గుండెన భోజన్న, రైటర్ గా యూ ప్రభాకర్ గౌడ్, జాయింట్ అకౌంట్స్ గా మారుపాక నారాయణ - దొనకొండ భూమన్న, లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న వాటర్ ప్లాంట్ కమిటీ సభ్యులను పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం వాటర్ ప్లాంట్ చైర్మన్ చంద్ర సోమ్ రావు మాట్లాడుతూ, బాలవికాస వాటర్ ప్లాంట్ వల్ల కలుగుతున్న ప్రయోజనాలను, శుద్ధి నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేశారు. ఇందులో



రెడ్ల కమలాకర్ రెడ్డి, బూతి తులసి దాస్, పెంట సునీల్, తిప్పేన శీను, టెండోజి శంకర్,వార్స శేఖర్,చెలెమెల చందు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీహరి రావు

జనవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడంపై శ్రీహరి రావు ని సీఎం అభినందించారు. మున్సిపల్ ఎన్నికల్లోను విజయ దుందుభీ మోగించాలని అన్నారు




## గొర్రెలకు మేకలకు తప్పకుండా నట్టల నివారణ మందు వేయించాలి

నేరడిగొండ జనవరి 02 (నిజం న్యూస్, ప్రతినిధి ):
అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని సవర్గం గ్రామంలో పశువుల డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాదవ్ కళ్యాణి - మహేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రాథోడ్ జీవన్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కూడా తమ పశువులకు నట్టల నివారణ మందు వేయించాలని పశువులకు నట్ల నివారణ మందు వేయించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇందులో పశువైద్య శాఖ సిబ్బంది. వెంకట్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## కలెక్టర్ ను కలిసిన రెడ్డి సంక్షేమ సంఘము సభ్యులు

గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 2 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం తరపున ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధ్యక్షులు, నల్ల నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గోపిడి రాం రెడ్డి,, కార్యవర్గ సభ్యులు నలిమేల నవీన్ రెడ్డి, లస్మ రెడ్డి, సరసన్ విఠల్ రెడ్డి, సామ స్వామి రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, స్వప్నిల్ రెడ్డి, బద్దం పురుషోత్తం రెడ్డి, సవిన్ రెడ్డి, రంజిత్ రెడ్డి మిగతా రెడ్డి బంధువులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిజేశారు వారికి
రెడ్డి సంఘం తరపున 30 బ్లాంకెట్స్ కలెక్టర్ కి అందిచడం జరిగింది.

1)అలాగె మన రెడ్డి హాస్టల్ కు రహదారి సమస్య గురించి తెలియజేయడం జరిగింది...

2) రెడ్డి యూత్ కన్వినర్ క్యాతం శివప్రసాద్ రెడ్డి గత నెల 27/11/2025 రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కీ మన రెడ్డి హాస్టల్ కు కోటి ( 1.0000000 ) రూపాయల నిధులు కావాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



సీఎంఓ ఆఫీస్ నుండి లెటర్ కలెక్టర్ కీ రావడం జరిగింది అని వారికి విన్నవించడం జరిగింది...

## సామజిక విప్లవ చైతన్య మూర్తి సావిత్రి బాయి పూలే

**- సావిత్రి బాయి పూలే జయంతి సందర్బంగా ప్రత్యేక వ్యాసం**
**- సత్యరాజ్ ఉప్పారపు, సామాజిక విశ్లేషకులు**



గుడిహత్నూర్ జనవరి 2 (నిజం చెపుతాం ప్రతినిధి)
మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయినిగా మహిళలు చదువు కోవడం ద్వారానే సామజిక, రాజకీయ, ఆర్థిక సాధికారిత సాధిస్తారని, వారి హక్కులను స్వేచ్ఛాయుత వాతావరణంలో పొందడానికి కావలసిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన ధీర వనిత సావిత్రి బాయి పూలే.
1890లో భర్త జ్యోతిరావ్ పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే సనాతన ఆచారాలకు విరుద్ధంగా తానే ఆయన చితికి నిప్పంటించి అంత్యక్రియలు చేసి, అభ్యుదయ భావాలు కలిగిన సంస్కరణవాదిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయింది.
సావిత్రీ బాయి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప రచయిత్రి.
1854లో కావ్య పూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా, ప్రక ృతి వర న, జానపద కళలు ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891లోకాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. పండుగలు, పబ్బాలు వంటి ఆరాటాల కోసం శక్తికి మించిన ఖర్చులు చేసే వాళ్ళను విమర్శిస్తూ 'కర్జ్' అనే వ్యాసం రాశారు.
మనకు సేవా రంగం అనగానే ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా గుర్తుకు వస్తారు. వారి స్థాయిలో, వారి కంటే ముందుగానే సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె తన తొమ్మిదవ ఏటనే పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో1840లో వివాహం జరిగింది. నిరక్షరాస్యులైన ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో వారి వద్దనే విద్యనభ్యసించి, విద్యావంతురాలు అయింది. ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 జనవరి 1న భర్త జ్యోతిబా పూలేతో కలిసి అణచివేతకు గురైన కులాల బాలికల కోసం
పుణెలో సావిత్రిబాయి మొదటి పాఠశాలను ప్రారంభించింది.
అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధినిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి, గెలిచారు.ఆమె మరణించింది. సావిత్రి బాయిని సూర్తీగా తీసుకొని వివిధ రంగాలలో రాణించిన మహిళలు ఎందరో మనకు చరిత్రలో కనిపిస్తారు. వారు డాక్టర్ ఆనంది బాయి జోషి. ఈమె పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొట్టమొదటి మహిళా వైద్యురాలు. పండిత రమాబాయి సంఘ సంస్కర్తగా, మహిళల విద్య కోసం, విముక్తి కోసం మార్గదర్శకులుగా గుర్తింపు పొందింది. రమాబాయి రనాడే మహిళా హక్కుల కార్యకర్తగా, సామాజిక కార్యకర్తగా కూడా ప్రసిద్ధి చెందారు. తారాబాయి షిండే సామాజిక కార్యకర్తగా, మహిళా హక్కుల కార్యకర్తగా క ృషి చేశారు.
సావిత్రి బాయి చేపట్టిన కార్యక్రమాలు ఈనాటికీ ఆచరణీయమే. మధ్యాహ్న భోజన పథకం, అందరికీ విద్య, పేరెంట్స్ మీటింగ్స్, సంక్షేమ హాస్టళ్లు, బోర్డింగ్ స్కూల్స్ నిర్వహణ ఇలాంటివి ఎన్నో. ఇలా చెప్పుకుంటూ పోతే,ఎంతైనాతక్కువే.వరట్నం గ ృహ హింస, లైంగిక వేధింపులు వంటివి ఆధునిక కాలంలోకూడా మహిళలపై జరుగుతూనే వున్నాయి. ఆమె ఆదర్శాలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ సూర్తీగా తీసుకొని మెరుగైన సమాజ నిర్మాణంలో మనవంతు క ృషి చేద్దాం.

## ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఏ.ఐ.యు జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలకు ఎంపిక

జనవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) ఏ.ఐ.యు సౌత్ జోన్ (అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ క్రీడలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆర్జీయూకేటీ విశ్వవిద్యాలయ స్థాయిలో ముందుగా నిర్వహించిన అంతర్గత బ్యాడ్మింటన్ క్రీడలలో రాణించిన విద్యార్థులు జాతీయస్థాయికి అర్హత సాధించారు.ఈ పోటీలు ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరిలోని కే. ఎల్. యూనివర్సిటీలో నిర్వహించనున్నారు. పోటీలు జనవరి 3వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించబడతాయి. దేశవ్యాప్తంగా ప్రముఖ విశ్వవిద్యాలయాన్ని ఈ క్రీడలను పాల్గొంటాయి.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుల జట్టును వి.సి. ప్రొ. ఏ. గోవర్ధన్, ఓ.ఎస్డి. ప్రొ.ఇ. మురళీ దర్శన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో, స్పోర్ట్స్



ఫ్యాకల్టీ ఇంచార్జ్ ఎం. రామక ృష , ఫిజికల్ డైరెక్టర్స్ శ్యామ్ బాబు, రవి కిరణ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ వసంత, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మరియు హార్వెస్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక!

**- అధ్యక్షులుగా జునుగురు లచ్చన్న,ఉపాధ్యక్షులుగా కోన మహేష్ ఏకగ్రీవ ఎన్ని**

జన్నారం,జనవరి 02,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి,దేవునిగూడా గ్రామాల ట్రాక్టర్ మరియు హార్వెస్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా జునుగురు లచ్చన్న,ఉపాధ్యక్షులుగా కోన మహేష్,కోశాధికారిగా కళ్లెం శివక ృష రెడ్డి,కళ్లెం శ్రీపాల్ రెడ్డి,సలహాదారులుగా గుండా మహిపాల్ రెడ్డి,జవహర్ లాల్,ముత్యం రాజన్న,దుర్గం రాజేందర్,గొర్రె మహేష్ యాదవ్,పంచేర్పుల మల్లేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షులు జునుగురు లచ్చన్న మాట్లాడుతూ..యూనియన్ బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి క



ృషి చేస్తానని అన్నారు.యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**- బీఆర్ఎస్ లో చేరిన 400 మంది బీజేపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**
**- పార్టీ ఖండువ కప్పి పార్టీలోని ఆహ్వానించిన జాన్సన్ నాయక్**



జన్నారం,జనవరి 02,(నిజం చెపుతాం న్యూస్)ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీకి కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు సుమారు 400 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ గులాబి ఖండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీజేపీ ముఖ్య నాయకులు జాదవ్ రవి,పవర్ గణేష్,రాథోడ్ రామారావు నాయక్,ఫకీర్ గుట్ట రాథోడ్,సచిన్ జాదవ్,ఉమాజీ నాయక్,వేణునగర్%--%కేబీనగర్ వాసి రామ్ నాయక్,రోహిత్ (వేణునగర్),నవోదయనగర్ ప్రెసిడెంట్ తరుణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి నాయకుడు,కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని,ఖానాపూర్ ప్రజల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.అలాగే,అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే ప్రతి ఎన్నికలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేద్దాం అని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి,ప్రజల ఆశయాలు నెరవేరే దిశగా పోరాడుతూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్కారం గ్రామ సర్పంచ్ అజ్మీరా రేణుకా,మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి



గుడిహత్నూర్ ఆదిలాబాద్ జనవరి 2 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు నరేష్ జాదవ్, శుక్రవారం మంత్రి వివేక్ వెంకటస్వామి ని హైదరాబాద్ లోని ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగ కలిశారు,ఆదిలాబాద్ జిల్లా లోని సమస్యలతో పాటు అభివ ృద్ధి పనులపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి ని కోరారు, ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి ఉన్నారు.

# నిజమైన ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి

**- సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి**
**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరిన సాంస్కృతిక సేన నేతలు**



నాగారం, జనవరి 02.నిజం చెపుతాం

హైదరాబాద్ అంబర్పేట్ లోని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్క ృతిక సేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఎంపీని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ భేటీలోటీపీసీసీ సాంస్క ృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్,సాంస్క ృతిక సేన నల్గొండ జిల్లా అధ్యక్షులు కోడి భీం ప్రసాద్,సాంస్క ృతిక సేన తుంగతుర్తి మండల అధ్యక్షులు కొమ్ము ఆంజనేయులు,సాంస్కృతిక సేన తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు కొమ్ము అంజిపాల్గొన్నారు.ఈ సందరరేగా సూర్యాపేట జిల్లా సాంస్క ృతిక సేన అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ మాట్లాడుతూ,గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆడి, పాడి ఉ ద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన నిజమైన ఉద్యమ కళాకారులకు టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలనలో అయినా ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాలని కోరారు.ప్రత్యేకంగా సాంస్క ృతిక సారధి విభాగంలో అర్హులైన ప్రతి నిజమైన ఉద్యమ కళాకారుడికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, వారందరికీ ఉద్యోగాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోరారు.నాయకుల మాటలను శ్రద్ధగా విన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉద్యమకళాకారులసమస్యలను ప్రభుత్వం ద ృష్టికితీసుకెళ్లిసానుకూలంగా పరిష్కరించేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సాంస్కృతిక సేన నాయకులు తెలిపారు

# కోదండ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, (యాచారం) జనవరి 2 (నిజం చెపుతాం)–: తెలంగాణ రాష్ట్ర రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్, మాజీ ఏమ్మెల్యే ముదిరెడ్డి కోదండ రెడ్డి కి జన్మదిన సందరరేగా శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి సభ్యులు %ః% ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, తెలంగాణ వ్యవసాయ రైతు కమిషన్ కమిటీ సభ్యులు మరికంటి భవాని రెడ్డి, కేవీఎన్ రెడ్డి, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, తమ్మలోని గూడా సర్పంచ్ దెంది రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెలోర్ అసోసియేషన్ - కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు.

శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మన సంస్క ృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలోర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, త ృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం భేల్ టౌన్షిప్ లో గల శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మరియు తారానగర్ లో గల విద్యానికేతన్ హైస్కూల్ నందు ఉపాధ్యాయినులకు మరియు విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెలోర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న స ృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్క ృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్క ృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గరకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉ త్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో ప్రిన్సిపాల్ శ్రీమతి కవిత, శ్రీమతి విజయలక్ష్మి మరియు శ్రీమతి రమ్య గార్లు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 30 ం 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యాపకురాళ్ళు శ్రీమతి కనకదుర్గ, శ్రీమతి వందన, శ్రీమతి ప్రజ్వల, శ్రీమతి జ్యోతిర్మయి, స్కూల్ కరస్పాండెంట్ శ్రీ రామాచారి మరియు ఫ్రెండ్స్ వెలోర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి, శివరామక ృష తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన నారాయణపేట జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 02 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా 3 వ విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నారాయణపేట మండలం జాజాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంను నారాయణపేట జిల్లా ఇంచార్జి కలెక్టర్ ప్రతిక్ జైన్ అడిషనల్ కలెక్టర్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ నాకు సామాన్య శాస్త్రం అంటే చాలా ఇష్టం అని నేను కలెక్టర్ గా కాకుండా ఇంజనీర్ గా చెప్పుకోవడం చాలా ఇష్టం అని విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్ మీరే అని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు బాగా వినాలని, ఏదైనా సాధించాలంటే ముందు ఆచరించాలని మనం చేయాలనుకున్నది ఫెయిల్ అయితే ఎందుకు ఫెయిల్ అయ్యింది మనకు తెలిసివస్తుంది అని అన్నారు,మరో ఆరు నెలల్లో కోస్గిలో బిర్లా ప్లానిటోరియం ఏర్పాటు అవుతుంది అని దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యాధికారి గోవిందరాజులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల నుండి 7 విభాగాలలో 135 ప్రదర్శనలు వచ్చాయని,వైజ్ఞానిక ప్రదర్శన లో 21 కమిటీ లు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి క ృషి చేస్తున్నాయని దీనికి అందరూ ఉపాధ్యాయులు సహకారం ఉందని అన్నారు, నేటి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి నోబెల్ స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ సందర్శించి వారితో ప్రశ్నలు అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# కేసీఆర్ హయాంలోనే తెలంగాణ సస్యశ్యామలం

**- బీఆర్ఎస్ కు జై కొట్టిన కడం మండలం గంగాపూర్ వాసులు**
**- జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో పెద్ద సంఖ్యలో చేరిన నాయకులు**



జన్నారం,జనవరి 02,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిచిందని భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు.కడం మండలంలోని పలువురు నాయకులు గంగాపూర్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 60మంది కార్యకర్తలు జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందరరేగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాకారం చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభివ ృద్ధి సాధించిందని,ముఖ్యంగా గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు.సంక్షేమం,అభివ ృద్ధి రెండింటిని సమన్వయంగా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేసే పార్టీగా బీఆర్ఎస్‌పై విశ్వాసం పెరిగి,ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వఛ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.గంగాపూర్ గ్రామ అభివ ృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం,గుర్తింపు కల్పిస్తామని,పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో సమస్యలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివ ృద్ధి దిశగా నడిచాయని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల మళ్లీ గ్రామాలు వెనక్కి నెట్టబడుతున్నాయని పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై ధైర్యంగా పోరాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ పోరాటం వల్లనే ప్రాథమిక చికిత్స ప్రారంభం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 02 ( నిజం చెపుతాం)సదరు కాంగ్రెస్ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులపై చౌకబారు నిందలు చేస్తే సహించం బిజెపి నాయకుల ప్రెస్ మీట్ సారాంశం ఏమి? కుంభం శివకుమార్ రెడ్డి ఏ హోదాలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో సమీక్ష నిర్వహిస్తారు అని ప్రశ్నించడం జరిగింది దానికి సమాధానం ఇవ్వకుండా కాలం చెల్లిన నాయకులు, తమ్ముడిని మునిసిపల్ చైర్మన్ చేయాలనుకుంటున్న నాయకుడు అంటూ ప్రగల్బాలు పలికితే సహించేది లేదు కాంగ్రెస్ పార్టీ డిసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలలో ఏలా జోక్యం చేసుకుంటాడు అసలు ప్రోటోకాల్ తెలియని మీరు బిజెపి గురించి మాట్లాడతారా? పూటకో పార్టీ గంటకో కండువా మార్చి విలువలకు తిలోదకాలు ఇచ్చి ఎం ఎల్ ఏ టికెట్ కే నోచుకోలేని మీ నాయకుడి నైతికత గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు పలికినట్లు ఉంటది కానీ మా నాయకుడు ఎన్ని ప్రలోభాలు చూపిన ఎన్ని ఆశలు చూపిన మొక్కవోని దిక్షతో ఒకే పార్టీలో ఉ ండి నైతికతకు నిలువెత్తు నిదర్శనంగా నిలవడం జరిగింది. రిజర్వేషన్ ప్రక్రియనే పూర్తీ కాలేదు ఇంకా సీట్లు సర్దుబాటు కాలేదు ఎలక్షన్ గెలవకుండా తమ్ముడిని ఛైర్మెన్ ఎట్లా చేస్తరు మీ అజ్ఞానానికి వుందిలేస్తున్నాం అయినామీ లాగా మాది కుటుంబ రాజకియ పార్టీ కాదు సొంత సామర్థ్యం ఉంటేనే నిలుస్తాడు.మీరు ఎన్ని నాటకాలు ఆడిన ఎన్ని జిమ్మిక్కులు మ్యాజిక్కులు చేసిన నారాయణపేట మున్సిపల్ చైర్మన్ సీటు బిజెపి దక్కించుకుంటుంది ఎందుకంటే ప్రజలు అన్ని గమనిస్తున్నారు కాబట్టి మీకు చెంపపెట్టుగా ప్రజా తీర్పుతోనే వెళ్లదవుతుంది కాబట్టి ఇప్పటికైనా మీరిచ్చిన వాగ్దానాల మీద పెన్షన్లు, రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, మహిళలకు 2500/– నిరుద్యోగ భ ృతి రైతుబంధు రుణమాఫీ స్తంభించిన పాలన వ్యవస్థ పై ద ృష్టి పెట్టండి మీ నాయకులకు భజన చేయడం ఆపండి నారాయణపేట ప్రజలు అన్ని గమనిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించిన నగర బీజేపీ అధ్యక్షులు సోషల్ వినోద్ కుమార్ గారు, బీజేవైఎం అధ్యక్షుడు, మణిశంకర్ గారు పాల్గొన్నారు

# అయ్యప్ప మహా పడిపూజ

ఇబ్రహీంపట్నం జనవరి 2 (నిజం చెపుతాం)–: ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గంగమ్మ– పెద్దమ్మ గుడి ఆవరణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన అన్నదాన ప్రభువు, ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంకాల దాసు, సీనియర్ జర్నలిస్టు( అయ్యప్ప స్వామి) మొలుగు శ్రీనివాస్, జిల్లా జర్నలిస్ట్ నాయకులు చెరుకూరి మహేందర్, %ఖఔజీ (ు%–143)నియోజకవర్గం అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ, నల్లోల కిషన్, సూరమోని బాబు, భూచక్రం గౌడ్, గోవర్ధన్ గుప్తా, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు..



# బి అర్ ఎస్ రవి యాదవ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు.

శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – నూతన సంవత్సరం పురస్కరించుకుని పలువురు, బి ఆర్ ఎస్ నాయకులు మసీద్ బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మారబోయిన రవి యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా రవి యాదవ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని పార్టీ ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు ఒక సైన్యం పని చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, నర్సింహా, గణేష్, రమేష్.. గోపీనగర్.. ఎం.డి. అఫ్సర్, షరీఫ్, ముజాహిద్ భాయ్, శంకర్, లక్కీ, జంగయ్య , కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సొసైటీ పర్సనల్ స్పెషల్.. అధికారులు నియామకం...



చర్ల జనవరి 2 (నిజం చెపుతాం) సొసైటీ చైర్మెన్ల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ పాలకవర్గాన్ని డిసెంబర్ 20వ తేదీన రద్దు చేసింది. ప్రభుత్వ అధికారులను. సొసైటీలకు పర్సనల్ స్పెషల్ అధికారులగా నియమించింది.



సత్యనారాయణపురం సొసైటీ పర్సనల్ అధికారిగా సీనియర్ ఇన్స్పెక్టర్ డిసిఒ ఆఫీసు నుండి ఎస్ వీరేష్ బాబును. చర్ల సొసైటీ కి అసిస్టెంట్ రిజిస్టార్ డి సి ఓ కొత్తగూడెం నుండి స్పెషల్ అధికారులుగా శుక్రవారం విధులకు హాజరయ్యారు

# ప్రజలకు నీడనిచ్చే వేపచెట్టు ప్రాణం తీశారు..





**- ఫారెస్ట్ అధికారులే పర్మిషన్ ఇచ్చారట..?**
**- తహసిల్దార్ కార్యాలయం ఎదుట.. వేప చెట్టు మాయం..**

చల్ల జనవరి 2( నిజం చెపుతాం) పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు చెట్లతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయంటూ ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ఫారెస్ట్ కార్యాలయాల్లో. పంచాయితీ కార్యాలయాల్లో మొక్కలు పెంచి వాటి రక్షణ చూసుకోవాలని ప్రభుత్వం అధికారులను నియమిస్తే వాటి రక్షణ చూసుకోవలసిన అధికారులు చెట్లను నరికివేయడానికి పర్మిషన్లు ఇస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీన్నిబట్టి విదులపట్ల అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఈ సంఘటన చూస్తే అర్థమవుతుంది. రెండు దశాబ్దాలకు పైగా ప్రజలకు నీడనిచ్చిన వేప చెట్టు తెల్లవారిరేసరికి ఆనవాలు లేకుండా పోవడంతో దుకాణాల యజమానులు, స్థానిక ప్రజలు నిరౌంత పోయారు.. ఇది ఎక్కడో కాదు సాక్షాత్ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట మేజర్ గ్రామపంచాయతీ షాపింగ్ ల పక్కన .20 సంవత్సరాల నుండి ప్రజలకు వేసవిలో చల్లటి నీడనిస్తున్న వేప చెట్టును తెల్లవారిసరేసరికి రంపాలతో నేలకూల్చారు. ఇంత జరిగిన మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏ ఒక్క అధికారి కూడా దీనిపై స్పందించలేదంటే అధికారులు విధుల నిర్వహణలో ఎలా ప్రవర్తిస్తున్నారు దీన్నిబట్టి అర్థం అవుతుంది. ఈ విషయమై పంచాయతీ అధికారులను అడగగా వద్ద ఎవరూ అనుమతి తీసుకోలేదని గ్రామ పంచాయతీ ఈవో సురేష్ తెలిపారు. ఫారెస్ట్ ఇన్చార్జి రేంజర్ క ృష ను వివరణ అడగగా షాపుకు అడ్డు వచ్చిందని అడిగితే పర్మిషన్ ఇచ్చామంటూ సమాధానం ఇచ్చారు.. మొక్కలను పెంచి అవి చెట్లు అయ్యేంతవరకు వాటి రక్షణ చూసుకోవలసిన ఫారెస్ట్ అధికారులే నరికేందుకు పర్మిషన్లు ఇస్తారా.. చెట్లను నరికే పర్మిషన్ ఆ ఫారెస్ట్ అధికారికి ఉందా అంటూ చుట్టుపక్కల ఉన్న షాపు యజమానులు మండిపడుతున్నారు... కొద్దిరోజుల క్రితం అంబేద్కర్ సెంటర్లోని ప్రధాన రహదారిపై ఉన్న వ ృక్షం కొమ్మలను షాపు యజమాని రాత్రికి రాత్రి నరికితే పంచాయతీ అధికారులు నోటీస్ బోర్డు ద్వారా తెలియపరిచి ఐదు మొక్కలు పెంచాలని నరికిన మోడు చిగురించే వరకు నీళ్లు పోయాలని. యజమానికి జరీం జరిమానా కూడా విధించారు.. మరి ఈ వ్యాప చెట్టును రంపాలతో పూర్తిగా కోసి పడేశారు. ఫారెస్ట్ అధికారులు ఏం చేస్తారో చూడాలి మరి...

# ఉరుకొండ పేట ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు

ఊర్కొండ న్యూస్ 2 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊరుకొండ పేట గ్రామం ఈరోజు ఊరుకొండ పేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వినాదారి ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఉండి లెక్కింపు ప్రారంభించారు హుండీ లెక్కింపు ఆదాయం. తేదీ 26-03-2025 నుండి02-01-2026 సుమారు 9 నెలలు6 వారాలు రోజుల ఆదాయం రూ 1528790.00 రూపాయల ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ అధికారి వీణదారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఊరుకొండ ఎస్సై క ృష దేవ పోలీస్ సిబ్బంది పాలకమండలి సభ్యులు. ఆలయ సిబ్బంది. దేవాలయం పూజారులు. ఉరుకొండ పేట కాంగ్రెస్ నాయకులు. ఊర్కొండ సర్పంచ్. ఊర్కొండ మండల వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు. ఆలయ భజన మండలి సభ్యులు. గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు







# ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన

నాగారం జనవరి 02.నిజం చెపుతాం జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శుక్రవారం రైతు భరోసా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు. 500 రూపాయలకు వంట గ్యాస్ ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్క ృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ సర్పంచ్ బోయపల్లి కిషన్, ఈ సమావేశంలో మాట్లాడారు అదేవిధంగా పరిసరాల పరిశు భ్రత గంజాయ్ డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో.సాంస్క ృతిక సారధి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. కళాబ ృందం సభ్యులు. గడ్డం ఉదయ్. గంట బిక్షపతి.మాగి శంకర్. పల్లెల రాము. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ.



కుంద మల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. గ్రామ నాయకులు ఎర్ర యాదగిరి. నాయని క ృష . సామేలు. పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్ధినీలతో ఎన్ఎస్ఎస్ శీతాకాల స్పెషల్ క్యాంప్

**- గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా విద్యార్థునుల సేవా సంకల్పం.**

తిరుమలాయపాలెం జనవరి 2 నిజం చెపుతాం న్యూస్, తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శీతాకాల స్పెషల్ క్యాంపు ఘనంగా నిర్వహించబడింది. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం వారం రోజుల పాటు గ్రామాన్ని దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టింది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా భానోత్ రెడ్డి,ప్రిన్సిపల్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల పాల్గొనగా, ఉపసభ అధ్యక్షులుగా విజయకుమారి హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తిరుమలాయపాలెం హాజరయ్యారు.ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ఈసం నారాయణ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందరరేగా వక్తలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రధాన ఉద్దేశం సమాజసేవద్వారా విద్యార్థుల్లో బాధ్యత, క్రమశిక్షణ, సేవా భావాన్ని, పెంపొందించడం అని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామంలో పారిశుధ్యం, ఆరోగ్య%శీ% అవగాహన,విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ,సామాజిక చైతన్య, కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఈ శీతాకాల స్పెషల్ క్యాంపు విద్యార్థినులకు అనుభవాత్మక విద్య గానిలవడమే కాక గ్రామ అభివ ృద్ధికి దోహదపడే కార్యక్రమంగా నిలుస్తుంది అని తెలిపినారు.ఖమ్మం మహిళ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏడు రోజుల నిర్వహించే శ్రమదాన శిబిరం గ్రామంలోని చిన్న సమస్యలను గుర్తించి శ్రమదానంతో పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కళాశాల విద్యార్థులు చేస్తున్న సేవలకు తిరుమలా యపాలెం ధరావత్ సుజాత నరసింహారావు క



ృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో చెత్త తొలగింపు, పరిసరాల శుభ్రత వంటి,కార్యక్రమాల విద్యార్థులు పాల్గొన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ శిబిరం మా పాఠశాల నుండి ప్రారంభం కావడం చాలా గర్వకారణంగా ఉ ందన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రమదానం మధ్యాహ్నం నాలుగు గంటల వరకు అవగాహన కార్యక్రమాలు సాయంత్రం 6:00 నుంచి సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన్ ఉపాధ్యాయ బ ృందం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్,వాలంటీర్లు, డిగ్రీ విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ సేవా సూార్తే పెంపొందించాలని శిబిరం కొనసాగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత నరసింహారావు ఉప సర్పంచ్ శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశల ఖమ్మం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి పి సావిత్రి కవిత సూర్యకుమారి జానకిరామ్ సత్యనారాయణ జానకి విజయ ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# ఆమనగల్‌లో ఏసీపీ కార్యాలయం ఏర్పాటు పట్ల హర్షం

**- రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్...**



మాడ్గుల జనవరి 02(నిజం చెపుతాం):ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మాడ్గుల,అమనగల్,కడ్తాల్,తలకొండపల్లి ప్రాంతాల అభివ ృద్ధికి నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం క ృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఈ ప్రాంతానికి సమీపంలో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేయడం ఆ ఫ్యూచర్ సిటీ పేరుతో పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏర్పాటు చేయడంతొ ఈ ప్రాంతం మరింత అభివ ృద్ధి దిశలో దూసుకుపోతుందని ఆయన అన్నారు.ఫ్యూచర్ సిటీ ఏర్పాటు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఆమనగల్ ప్రాంతంలో ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం నూతనంగా ఏసీపి కార్యాలయం మంజూరు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆమనగల్ లో ఆర్డీవో కార్యాలయం,అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను విడతలవారీగా నెరవేరుస్తుందని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆమనగల్,మాడ్గుల,తలకొండపల్లి,కేశంపేట మండలాలను కలుపుతూ ఇటీవల ఆమనగల్ ప్రాంతంలో ఏసీపి కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకమని ఆయన అన్నారు. రాబోయే 3 యేడ్లలో ఈ నాలుగు మండలాలలో ఏక్కడ అవసరం ఉంటే ఆ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటుచేసి ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం క ృషి చేస్తుందని ఆయన అన్నారు.

# అరికేపూడి గాంధీ హయంలో ఆటకెక్కిన శిలాపలకాలు..

**- మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.**

శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జవహర్ కాలనీ లో 25 లక్షల నిధులతో నిర్మించిన శిలాపలకం శిథిలావస్థలో ఉంది..కాలనీ వాసుల డబ్బు తో టెంట్,మైకు,పూల దండలు,షాల్వాలు,కొబ్బరికాయలతో ఘనంగా ఏర్పాటు చేసిన శిలాపలక%శీ%.. 25 నెలలు పూర్తి కావస్తున్నా 25 ఇటుకలు కూడా పెట్టని దుస్థితి.. అరికేపూడి కి అధికార వ్యామోహం తప్ప...ప్రజా సమస్యల పరిష్కరం మీద ద ృష్టి లేదు...మ్మెల్యే ఎన్నికలు అప్పుడు శిలాపలకాలు పెట్టారు మళ్ళీ జి ఎచ్ ఎం సి ఎన్నికల ద ృష్ట్యా మళ్ళీ ఇప్పుడు శిలపలకలు పెడుతున్నారు..పనులు కానీ శిలాపలకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న వైనం...చందానగర్ డివిజన్ జవహర్ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల నిధుల పేరిట 25 నెలల క్రితం అంగరంగ వైభవంగా మ్మెల్యే తో పాటు పెద్ద పెద్ద నాయకులు హాజరై కాలనీ వాసులచే టెంట్,మైకు,పూల దండలు,షాల్వాలు,కొబ్బరి కాయలతో శిలపలకాం ఏర్పాటు చేయటం జరిగినది.25 నెలలు గడుస్తున్నా చెప్పులు అరిగెల కాలనీ



వాసులు మ్మెల్యే చుట్టూ తిరిగిన పనులు ప్రారంభం కాలేదు.మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి మళ్ళీ కొత్త శిలాపలకలు పెడుతున్నారు. ఇలాంటి కోట్లాది రూపాయల పనులు కానీ శిలాపలకలు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రజల ఓట్ల కోసం పనులు కానీ శిలాపలకల గురించి ప్రజలు ఆలోచించి వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సలీం, చందర్ రావు, గౌస్, ప్రమోద్, అనంత రెడ్డి,సునీత,శభనా తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బ్రైడల్ జ్యువెలరీ షో





శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, 02 జనవరి నుండి 11 జనవరి 2026 ప్రపంచంలో అత్యంత వేగంగా అభివ ృద్ధి చెందుతున్నమరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, చందానగర్ షోరూంలో ప్రారంభించారు ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 02 జనవరి నుండి 11 జనవరి, 2026 వరకు వరకు కొనసాగుతుంది. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివ ృత్తం (షో ది వే). ఈ ఇతివ ృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్క ృతులు మరియు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం, తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం, ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు, ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక. ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మారంలో ముందుకు తీసుకెళ్తూ, నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది, తన వివాహం తనకెప్పటికీ సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు మరియు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్' వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో సందరరేగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లను పొందండి. బంగారం, రత్నాభరణాలు మరియు అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు, వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు, 2026 జనవరి 18 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు వజ్రాభరణాల పై 100% విలువ లభిస్తుంది. బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధ ృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ మరియు జిఐఎ ధ ృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

# జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలసిన యలమంచి ఉదయ్ కిరణ్.

శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అండ్ చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తన బ ృందంతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అండ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ని, అలాగే కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ అండ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఘనంగా, ఆత్మీయంగా తెలియజేశారు. ఈ సందరరేగా జగదీశ్వర్ గౌడ్ ని, బండి రమేష్ ని సంప్రదాయ శాలువాలతో సత్కరించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమం పర్యావరణ సంరక్షణతో పాటు పార్టీ నాయకత్వానికి ఇచ్చిన గౌరవాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి రమేష్, రత్నాచారి, ప్రసాద్, గురువులు, వాసు, గోపీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ని కలిసిన కప్పాడు సర్పంచ్

ఇబ్రహీంపట్నం ,జనవరి 2 (నిజం చెపుతాం)–: ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు సర్పంచ్ గా గెలుపొందిన గీత రాములు, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ( బంటి) కలిసి కృతజ్ఞతలు తెలిపారు..



# మంచినీటి పైపులకు మరమ్మతుల పనులు...





గండిపేట్, జనవరి 2 (నిజం చెపుతాం): గత కొన్ని రోజులుగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రోడ్డు పనులు చేపడుతున్న తరుణంలో మంచినీటి పైపులు డామేజ్ అయ్యాయి. దీంతో లీకు కావడంతో జలమండలి అధికారులు మరమ్మతుల పనులను చేపట్టారు. లంగర్ హౌస్ రింగ్ రోడ్డు ప్రాంతంలో పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 101 వద్ద గత కొన్ని రోజులుగా జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. అయితే ఈ పనులు చేపట్టడంతో పక్కనే ఉన్న మంచినీటి పైప్లైన్ లకు పగుళ్లు రావడంతో మంచినీటి పైప్లైన్లో మురికి నీరు రావడంతో జలమండలి అధికారులు గత రెండు రోజులుగా మరమ్మత్తుల పనులు చేపట్టారు. లంగర్ హౌస్ డివిజన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో 300 ఇంచుల పైప్ లైన్లు మరమ్మతుల పనులను శుక్రవారం చేపట్టారు. ఈ క్రమంలో గత నాలుగు రోజులుగా లంగర్ హౌస్ ప్రాంతంలో మంచినీరు సరిగా రాకపోవడంతో మరమ్మతులు చేపట్టడంతో శుక్రవారం లంగర్ హౌస్ పలు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా కొనసాగింది. మంచినీటి సరఫరా కొనసాగడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# నిబంధనలు పాటించని పాఠశాలలకు నోటీసులు

**- మండల ఇన్ ఛార్జి విద్యాధికారి సర్దార్ నాయక్..**

మాడ్గుల జనవరి 02( నిజం చెపుతాం ): మండలంలోని ఇర్విన్,నాగిళ్ళ,బ్రాహ్మణపల్లి మాడ్గుల మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గురువారం పాఠశాలలను నిర్వహించడం పట్ల నిజం చెపుతాం దినపత్రికలో వార్త ప్రచురించగా మండల ఇన్ ఛార్జి విద్యాధికారి సర్దార్ నాయక్ స్పందించి నోటీసులు జారీ చేసిన



# నిర్మల్ జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





జనవరి 2: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) కలెక్టర్ అభిలాష అభినవ్‌కు నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌కు గిఫ్టులు, కేకులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్ఛాలను అందించారు. కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. అధికారులకు కలెక్టర్ సందేశంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులంతా ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు.శుభాకాంక్షలు తెలిపిన వారుకలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, టిఎన్జీవో సంఘ నాయకులు, పలువురు జిల్లా మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన - ఏలేటి అశ్విన్ రెడ్డి

నేరడిగొండ జనవరి 02 (నిజం న్యూస్, ప్రతినిధి ): టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ రాబోయే రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేలా కృషి చేయాలనీ కోరారు.అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ, జరగబోయే ప్రతి ఎన్నికల్లో నా వంతుగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి తోడ్పాటు అందిస్తానని తెలియచేసారు .



# కెఎల్ఆర్ కాలేజీ నిర్లక్ష్యమే బస్ ప్రమాదానికి కారణం





**- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: నాగెల్లి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ బీ మణుగూరు జనవరి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి పాల్వంచకు ఇంజినీరింగ్ విద్యార్థులతో బయలుదేరిన కె ఎల్ ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ బస్సు మొండికుంట అటవీ ప్రాంతంలో ప్రమాదానికి గురై బోల్తా పడటం తీవ్ర విషాదకరమని ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ అన్నారు. ఈ ప్రమాదానికి కాలేజీ యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ఆయన తీవ్రంగా విమర్శించారు.రెండు రోజులుగా బ్రేక్‌డౌన్‌లో ఉన్న బస్సునే విద్యార్థులతో నడపడం వల్లే ప్రమాదం జరిగిందని, బస్సుకు ఫిట్‌నెస్ లేకపోవడం, పరిధి మించి విద్యార్థులను ఎక్కించడమే ప్రధాన కారణాలని ఆయన ఆరోపించారు. ప్రమాదానికి గురైన వారిలో సింగరేణి కార్మికులు, పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు అధికంగా ఉన్నారని తెలిపారు.కాలేజీ యాజమాన్యం ఫీజుల వసూలుపై చూపుతున్న శ్రద్ధ విద్యార్థుల భద్రతపై లేదని మండిపడ్డారు. బస్ సర్వీస్ పేరుతో భారీగా ఫీజులు వసూలు చేసి సరైన వాహనాలు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ప్రమాదానికి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత విద్యార్థులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, అలాగే ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపిన కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కూడా కోరారు.

# నిర్మల్ ఆర్టీవో కార్యాలయంలో రోడ్డు భద్రతపై అవగాహన, ప్రతిజ్ఞ చేయించిన అధికారులు

జనవరి 02:(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా నిర్మల్ ఆర్టీవో కార్యాలయంలో అధికారులు రోడ్డు భద్రతా ప్రమాణాలపై విస్తృత అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన యువకులు, ప్రజలకు మోటారు వాహన చట్టంలో పొందుపరిచిన నిబంధనలు, రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు.భారతదేశ పౌరుడిగా ప్రతి వాహనదారుడు చట్టప్రకారం వాహనం నడపాల్సిన బాధ్యత ఉందని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు ఇతరులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా లైసెన్స్ కోసం వచ్చిన వారితో రోడ్డు నియమాలు పాటిస్తామని, ప్రమాదాలను నివారించేందుకు బాధ్యతగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం, 2025 సంవత్సరంలో నిర్మల్ జిల్లాలో 568 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, వాటిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు, 660 మంది గాయపడ్డారు. అలాగే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2025లో లక్షకు పైగా రోడ్డు ప్రమాదాలు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.ఈ గణాంకాలు ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేస్తున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని, నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంతో యువతలో అవగాహన పెరిగి, రోడ్లపై భద్రత మరింత మెరుగవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# పురుషోత్తపట్నం గ్రామంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కు రాపత్తు సేవ

భద్రాచలం జనవరి 2)నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:దక్షిణాయోధ్య ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , రంపచోడవరం జిల్లా, ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో సీతారామచంద్ర స్వామివారిని మంగళ వాయిద్యాలతో, కోలాటాల బృందంతో రంగవల్లికల మధ్య స్వామివారిని గొప్ప ఊరేగింపుగా తీసుకువచ్చి పురుషోత్తపట్నం గ్రామంలోని రామాలయంలో ఘనంగా రాపత్తు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నపిల్లలచే కూచిపూడి, కథాకేళి భరతనాట్యం, కోలాటం నిర్వహించడం జరిగింది. భక్తులు గ్రామస్తులు అందరూ కలిసి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి రాపత్తు సేవను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందూరు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాస్, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, విజ్జిగిరి రవితేజ, పుట్టి శ్రీనివాస్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసరావు, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, అన్నెం జై చంద్ర రెడ్డి, పుట్టి వెంకటయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# లబోదిబోమన్న కౌలు రైతు

**- న్యాయం చేయాలంటూ వేడుకోలు**

**- 10 లక్షల వరకు పెట్టుబడి**

నిజం న్యూస్ జనవరి 2 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూర్ మొక్కజొన్న తోటకు 5 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి కలుపు మందు పిచికారి చేసి పంట మొత్తం ఎర్రగా మాడి దెబ్బ తినడంతో లబోదిబోమన్నాడు ఓ రైతు.. వివరాలలోకి వెళితే తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన సాయిని అప్పారావు అనే రైతు ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో14 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. 14 ఎకరాలలో ఓ కంపెనీ కి చెందిన 602 రకం మొక్కజొన్న సీడ్ ను ఏజెంట్ ద్వారా కొనుగోలు చేసి విత్తాడు. మొక్కజొన్న పైరులో కలుపు పెరగడంతో కలుపు మందు పిచికారి చేయడం కోసం ఓ పురుగుల మందు దుకాణ%శీ%లో టి%శీ%జర్ మరియు అట్రాజన్ అను కలుపుమందును పిచికారి చేశాడు. పిచికారి చేసిన నాలుగవ రోజు నుంచి మొక్కజొన్న తోట ఎర్రప డి మాడిపోవడం మొక్క ఎదుగుదల లేక కు ళ్లిపోవడం గమనించాడు. దాంతో విత్తన కంపెనీ వారిని మరియు క లుపు మందు ఇచ్చిన పురుగమందు దుకాణ యజమానులను సమాచారం అందించాడు. దాంతో వారు రేపల్లె వాడ గ్రామంలోని మొక్కజొన్న తోటను పరిశీలించారు. విత్తనాలు ఇచ్చిన కంపెనీ వారు విత్తనం నాణ్యమైనదేనంటూ, కలుపు మందు ఇచ్చిన పురుగుమందుల యజమాని ఇచ్చిన కలుపు మందు నాణ్యమైనదేనంటూ వ్యవసాయ అధికారులు శాంపిల్స్ సేకరించి ఎక్కడ పొరపాటు జరిగిందో తెలపాలన్నారు.



**కౌలు రైతు ఆవేదన... సాయిని అప్పారావు**

సొంత భూమి లేక ఎన్నో కష్టాలు పడి కౌలు భూమిని సంవత్సరానికి ఐదు లక్షల రూపాయలువెచ్చించి వ్యవసాయం చేస్తున్నానని ఈ మొక్కజొన్న కోసం ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని, కలుపు పెరగడంతో కలుపు మందు పిచికారి చేయడం వల్ల పంట మొత్తం నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పెళ్లి కావలసిన ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, పంట చేతికొస్తే కూతురు పెళ్లి చేద్దామని అనుకున్నానని వాపోయాడు. వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని అభ్యర్థించాడు

# ఉన్నతమైన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిద్దాం..

**- తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

భద్రాచలం జనవరి 2(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఉన్నతమైన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభించాలని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో తాసిల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లో జరిగిన అనుభవాలను తీసుకొని భవిష్యత్తుపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు. భద్రాచలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం లో రేషన్ డీలర్ల కీలకపాత్ర అని ఎమ్మార్వో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తగా కార్డులు పొందిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ పట్టణ రేషన్ డీలర్స్ పండు తదితరులు పాల్గొన్నారు.



# మనం చీరలు కడతాం...

మన దేశంలో చీరలు కట్టుకోవడం, లండన్‌లో షార్ట్స్, స్కర్ట్స్ వేసుకోవడం ఆయా ప్రాంతాల అలవాట్లని ప్రముఖ సినీ నటి రోహిణి అన్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని చెప్పారు. పిల్లలు డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు పోలీసులు, అధికారులు కృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. పిల్లలను మంచి దారిలో నడిపించాలని సూచించారు. స్నేహితుల కోసం లేదా ఇతర కారణాల వల్ల చెడు అలవాట్లు చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలన్నారు. పిల్లల్లో మార్పులు కనిపిస్తే, వారితో మాట్లాడి అన్ని విషయాలు వివరించాలని సూచించారు.

# జూలూరుపాడు పంచాయతీకి పాలకవర్గం వచ్చేది ఎన్నడు?

**- పారిశుద్ధ పనులకు నోచుకోని పంచాయతీగా జూలూరుపాడు గ్రామపంచాయతీ.**




నిజం న్యూస్ జనవరి 02 ( వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము): మండల హెడ్ కోటర్ పేరుతో ఉన్న పంచాయతీకి పాలకవర్గం వచ్చేది ఎన్నడు? జూలూరుపాడు గ్రామపంచాయతీ ఏజెన్సీ పరిధిలోకి రాదు జనరల్ ఎలక్షన్లు జరపాలి అంటూ కొందరు హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి వితంతమే. అయితే ఇది ఇలా ఉ ఒడగా గ్రామ పంచాయతీలో తక్షణమే పంచాయితీ ఎన్నికలు నిలిపివేయాలంటూ , ఉత్తర్వులు రాగా తక్షణమే నిలిపివేయడం జరిగినది. ఇదిలా ఉండగా గ్రామ పంచాయతీలో పాలకవర్గం లేక అస్తవ్యస్తంగా పరిస్థితులు మారాయి అంటూ కొందరు గ్రామపంచాయతీ ప్రజలు తెలుపుతున్నారు పారిశుద్ధ పనులు నిలిచిపోయే పరిస్థితులు కనబడుతున్నవి పాలకవర్గం ఉంటే వారు చెప్పిన పనులు సంబంధిత అధికారులు కార్మికులు చేసేవారు ఇప్పుడు అలా చేసే పరిస్థితి లేనివిధంగా కనపడుతూ ఉంది పంచాయతీ ట్రాక్టర్ నడిపే పరిస్థితి లేదు అన్నట్లుగా ఉంది వ్యవహారం గ్రామపంచాయతీకి పాలకవర్గం వచ్చేది ఎన్నడు? పారిశుద్ధ్య పనులు చక చకా జరిపేది ఎన్నడూ? అంటూ గ్రామపంచాయతీ ప్రజలకు కొందరు తెలుపుతున్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీ సర్పంచులు లేక అవస్థలు పడుతున్నామని, ఇంకా ఇలాగే కొనసాగితే , ఎన్నికలు జరపకుండా నిర్లక్ష్యం వహిస్తే, శిధిలా వ్యవస్థకు పాల్పడడం ఖాయమని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామ పంచాయతీకి ఎన్నికలు నిర్వహించాలని జూలూరుపాడు గ్రామపంచాయతీ లో ఉన్న గ్రామస్తులు అయోమయ స్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ ప్రజల గోరు నీ విని ఎలక్షన్ ను నిర్వహించాలని పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు కోరుతున్నారు.

# ఉన్నత విద్యను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర -ఎంఈఓ వాసవి

నిజం న్యూస్ జనవరి 2 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ప్రాథమిక, ఉన్నత విద్యను బలోపేతం చేయటంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఏన్కూర్ మండల విద్యాశాఖాధికారి యన్.వి.యన్.ఏ.వాసవీ దేవి అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం విద్యావరుల కేంద్రంలో 2026 సంవత్సరానికి సంబంధించిన టిఎస్ యూటిఎఫ్ డైరీలు,వాల్ క్యాలెండర్లను వారు ఆవిష్కరించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని క ృషి చేయాలని సూచించారు. విద్యా వ్యవస్థ అభివ ృద్ధికి టీఎస్ యుటిఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే కార్యక్రమంలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ పిఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని,ఈ- కుబేర్లో వున్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2026 లో ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు.పాఠశాల విద్యాశాఖలో పర్యవేక్షణ లోపం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్,పీఈటి పోస్టులు అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు స్థాపించి నేటికీ 13 సంవత్సరాలు గడుస్తున్న ఒక్క పోస్టు కూడా నేటికీ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని,తాత్కాలిక ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయటం వల్ల గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు వెంటనే మంజూరు చేసి పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని కోరారు.యుఆర్ఎస్,కెజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలానికి వేతనాలు మంజూరు చేయాలని, సీఆర్టీల జీతాలు నెల నెల మంజూరు చేయాలని,కాంట్రాక్ట్ టీచర్ల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.రామ్ చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్. పుల్లయ్య,ఉపాధ్యక్షులు కే.శ్రీదేవి, జే.పుల్లయ్య, కోశాధికారి నరసింహారావు,హెచ్ఎం బి.లక్ష్మా,సీనియర్ నాయకులు రాఘవరావు,శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు,బి.సింగ్యా, శ్యామ్ కుమార్, హతీరాం, సూర్య ప్రకాష్,శ్రీరామ్,రవి కిరణ్, నిర్మలా,రమణమ్మ,హుస్సేన్, చంద్రిక,సుహాసిని,లత,నాగమణి శ్యామల,ఉషశ్రీ, వెంకటరమణమ్మ,సౌందర్య,రవి, హర్యానాయక్,జె.నాగేశ్వరరావు, ఎం.చందర్రావు,పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో -వీడియో గ్రాఫర్స్ క్రికెట్ టోర్నీ





**- కృష్ణమోహన్ఎలెవన్ జట్టు విజయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, జనవరి 2 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంనూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మణుగూరు ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో స్నేహపూర్వక క్రికెట్ టోర్నీని ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నీలో అసోసియేషన్కు చెందిన సభ్యులను మూడు జట్లుగా విభజించి ట్రయాంగిల్ సిరీస్ విధానంలో పోటీలు నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన ఈ మ్యాచ్లలో మూడు జట్లు పరస్పరం తలపడగా, అసోసియేషన్ అధ్యక్షుడు క ృష మోహన్ నేత ృత్వంలోని క ృష మోహన్ ఎలెవన్ జట్టు విజేతగా నిలిచింది. నిత్యం ఫోటోగ్రఫీ వ ృత్తిలో బిజీగా ఉండే ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్కు ఇలాంటి స్నేహపూర్వక క్రీడలు ఆటవిడుపుని అందించడమే కాకుండా, సభ్యుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని, ఆరోగ్య పరంగా కూడా ఎంతో ఉపయోగకరమని అసోసియేషన్ అధ్యక్షులు క ృష మోహన్, కార్యదర్శి పుసులూరి శ్రీనివాస్లు తెలిపారు. మణుగూరు ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాకే ఆదర్శంగా నిలవాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహించాలని గౌరవ అధ్యక్షులు గాజుల పూర చందర్ రావు ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు.

# విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి

గరిడేపల్లి జనవరి 2 (నిజం చెపుతాం)విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే తమ ద ృష్టికి తీసుకు వచ్చినట్లయితే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పరిష్కరించడానికి క ృషి చేస్తానన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు మిఠాయిలను అందజేశారు. ఈ సందరరేగా ఎంఈఓ చత్రునాయక్ వారిని పూలదండలతో




శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొలుకులపిల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**- సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి**

మద్దుల జనవరి 02(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కోల్కులపల్లి గ్రామంలో సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి ల ఆధ్వర్యంలో మహిళా మణులకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సైబరాబాద్ పోలీస్ పత్రికా ప్రకటన.. ప్రజా ప్రయోజనార్థం జారీ..

**- సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!**
**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**
**- అనుమానితుల కదలికలపై సమాచారం అందించాలి**
**- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**



శేరిలింగంపల్లి, జనవరి 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సైబరాబాద్: సంక్రాంతి పండుగ సందరరేగా చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి ముత్యం రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ ద ృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ క్రైమ్స్ ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.. సై బ రా బా ద్ కమీషనరేట్లో పోలీసులు ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్ర వాహనాలు, కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, దినపత్రికలను %డ% పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని గమనించి మీరు ఇంట్లో లేరనే విషయాన్ని దొంగలు గమనిస్తారనే విషయాన్ని గుర్తుంచుకోండి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకపోవడం మంచిది. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.

ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటిలోపల సీసీ కెమెరాలు అమర్చు కొని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో అమార్చండి. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి ద ృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. ాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక ద ృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర ఉంచుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం ఇవ్వాలి.నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్మెన్లకు తెలపాలి. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్లే వివరాలు ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వఛరేదంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి. - సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుంచి జారీ చేయనైనది.

# మాడ్గుల సర్పంచ్,ఉప సర్పంచ్ లకు సన్మానం

మాడ్గుల జనవరి 02 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రానికి చెందిన సర్పంచ్,ఉప సర్పంచ్ గా భారీ మెజారిటీతో విజయం సాదించిన ముదేంటి రజిత దేవయ్య గౌడ్, ఉప సర్పంచ్ సూదిని శరత్ రెడ్డిని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపీపీ జంగయ్య, అరవింద్ గౌడులతో కలిసి మాడ్గుల వాసులు రిటైర్డ్ ఎస్సై సూదిని దేవెందర్



రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి కొరకు మీ వంతుగా క ృషి చేస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ

మాడ్గుల జనవరి 02( నిజం చెపు తాం): మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 8 యేడ్లుగా తెలుగు ఉపాధ్యాయునిగా విద్యార్థులకు సేవలు అందిస్తూ శుక్రవారం తెలుగు ఉపాధ్యాయుడు సుధాకర్ పదవి విరమణ పొందడం అభినందనీయమని పూర్వ విద్యార్థులు అన్నారు.ఈ మేరకు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, వివిధ ప్రాంతాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాల శాలువతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడి అభినందించారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల ఉపాధ్యాయ బ ృందం తో పాటు వివిధ ప్రాంతాల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పదవి విరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయుడు సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

# కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ బస్సు బోల్తా







**- కృష్ణసాగర్ అటవీ ప్రాంతంలో ఘోర ప్రమాదం**
**- 60 మంది విద్యార్థుల్లో పలువురికి తీవ్ర గాయాలు**
**- సహాయక చర్యల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ బూర్గంపహాడ్ జనవరి 2 (నిజం చెపుతాం) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని కృషసాగర్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల బస్సు అదుపుతప్పి బోల్తాపడిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. మణుగూరు నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ బస్సు కృషసాగర్ అటవీ ప్రాంతానికి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఒక్కసారిగా రోడ్డు పక్కకు బోల్తాపడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాద దృశ్యం చూసి ప్రత్యక్ష సాక్షులు కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటన జరిగిన వెంటనే స్థానికులు, దారిలో వెళ్తున్న ప్రయాణికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను అత్యవసర వాహనాల్లో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రుల ఆవేదనప్రమాద వార్త తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో ఆసుపత్రికి పరుగులు తీశారు. తమ పిల్లలు క్షేమంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. విద్యాసంస్థల బస్సులు వరుస ప్రమాదాలకు గురవుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యాజమాన్యాల నిర్లక్ష్యమే ఇలాంటి ఘటనలకు కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నేనున్నా%ొా% అధైర్యపడకండి - మాజీ ఎమ్మెల్యే రేగా..**

ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తక్షణమే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. గాయపడిన విద్యార్థులకు ధైర్యం చెప్పుతూ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విద్యార్థులను స్వయంగా దగ్గరుండి 108 అంబులెన్సుల్లో ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవాగుణాన్ని పలువురు అభినందించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేపట్టగా, విద్యార్థుల భద్రతపై కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారుఎమ్మెల్యే పాయంతక్షణమే అధికారులు స్పందించాలిఎమ్మెల్యే పాయం - హాస్పటల్లో విద్యార్థులకు వైద్యులు సకాలంలో వైద్యం అందించాలి చరవాని లో పూర్తి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

# రౌడీయిజం చేస్తే సహించం..డిఎస్పీ రవీందర్ రెడ్డి

**- రాజకీయ అండతో రాడీజం చేస్తే కఠిన చర్యలు.**
**- శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం.**




భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రతినిధి, సత్యనారాయణ, జనవరి 02 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, రౌడీయిజం ప్రదర్శిస్తే ఎంతటివారైనా సహించబోమని, ముఖ్యంగా పార్టీలు, నాయకులు అండతో సాధారణ ప్రజలపై జులుం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రథమ లక్ష్యం అని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మణుగూరు ప్రాంతంలో ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయి. సాధారణ ప్రజలను బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం, రాజకీయ అండతో అక్రమాలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని, ఎవరి పైగా ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# భైంసా మున్సిపాలిటీలోని 26 వార్డులకు సంబంధించి ఓటర్ జాబితాలను శుక్రవారం సబ్ కలెక్టర్ విడుదల


**- అయితే ఈ జాబితాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు బాలాజీ సూత్రవే ఆరోపించారు.**




జనవరి 2 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిబంధనల ప్రకారం ప్రతి వార్డు పరిధిలోని ఓటర్ల వివరాలతోనే ఓటర్ లిస్ట్ రూపొందించాల్సి ఉండగా, పలు వార్డులకు చెందిన ఓట్లు ఇతర వార్డుల్లో కలిపినట్లు గుర్తించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా వార్డు నెంబర్ 7లో విడుదలైన కొత్త ఓటర్ జాబితాలో మొత్తం 1,437 ఓట్లు ఉండగా, అందులో కనీసం 600కు పైగా ఓట్లు ఇతర వార్డులకు చెందినవిగా ఉన్నాయని ఆరోపించారు. వార్డు సరిహద్దులు సరిగా పాటించకుండా ఓటర్ జాబితాలు రూపొందించడం ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించేదిగా ఉందని ఆయన అన్నారు. ఈ లోపాలను సరిచేయాలంటే కేవలం ఒక వార్డు కాకుండా మిగతా 25 వార్డుల ఓటర్ జాబితాలను కూడా సమగ్రంగా పరిశీలించి, వార్డు వారీగా తిరిగి సరిచేయాల్సిన అవసరం ఉందని బాలాజీ సూత్రవే సూచించారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని, వార్డు సరిహద్దుల్లో నివసించే ఓటర్ల పేర్లు ఆయా వార్డుల ఓటర్ జాబితాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బోగస్ ఓట్లను తొలగించాలి

యాదగిరిగుట్ట,జనవరి 2(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 6వ వార్డులో ఉన్న బోగస్ ఓట్లను తొలగించాలని ఆ కాలనీకి చెందిన సీనియర్ నాయకుడు తాళ్ల రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన ద్వారా కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాచేపల్లి గ్రామానికి చెందిన ఎరుకలకు తెగిన సంచార కుటుంబీకులు గతంలో యాదగిరిగుట్టకురాగా కొందరి స్వార్థ రాజకీయాల వల్ల వారికి ఓట్లు కల్పించారు. కానీ నేటికీ వారికి ఇక్కడ స్థిర నివాసం లేదు వీరిలో చాలామంది వేరే ప్రాంతాలకు తరలి వెళ్లారు. కానీ ఇక్కడ వారికి ఓటు హక్కును అలాగే ఉంచడం వల్ల రిజర్వేషన్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆంధ్ర తో పాటు తెలంగాణలో రెండు రాష్ట్రాల్లో వీరికి ఓటు హక్కు ఉండడం విశేషం. దాచేపల్లి లో 127, 128 లో వీరికి ఓట్లు ఉన్నట్టుగా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. యాదగిరిగుట్టలో 3-133 అనే ఇంటి నెంబర్ పై బై వేసి దాదాపు 80 పైగా ఓట్లు ఉన్న ఓట్లను వెంటనే తొలగించాలని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ చేయాలని ఆయన కోరారు.



# ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో- నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

**- యువత సద్వినియోగం చేసుకోవాలి మెంటర్ రమణ**



నేరడిగొండ జనవరి 02(నిజం న్యూస్, ప్రతినిధి ): అదిలాబాద్ జిల్లా లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల మెరుగుకై ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్ మెకానిక్,హెూటల్ మేనేజ్మెంట్ మరియు డాటా ఎంట్రీ ఆపరేటింగ్ కోర్సులలో 45 రోజుల ఉచిత శిక్షణ తో పాటు ఉచిత భోజన వసతి,మరియు హాస్టల్ వసతి కూడా కల్పించబడును శిక్షణ తర్వాత 100% జాబ్ ఇవ్వబడును అని మెంటర్ రమణ తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు ఎన్, ఎస్, డి, సి నుండి అందజేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని రమణ తెలిపారు. పూర్తి వివరాలకై ఫోన్ నెంబర్ 9959346423 అనే నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

# పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం





**- అల్లందేవిచెర్వు గ్రామసర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్**

సంస్థాన్ నారాయణపురం,జనవరి02,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్,ఆధ్వర్యంలో గ్రామస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల సమావేశం నిర్వహించడం జరిగింది. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా వైద్య శాఖ సిబ్బంది సుర్వి లావణ్య,ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్,పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ పాలకవర్గానికి తమ వంతు సహకారం అందజేయాలని ఆదేశించారు,ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి నిలువ ఉన్న నీటి తొట్లలో దోమలు గుడ్లు పెట్టి తోకపురుగులుగా జన్మించి తద్వారా దోమలుగా రూపాంతరం చెంది ప్రజలను కరవడం వలన డెంగ్యూ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి కాబట్టి ఎవరు కూడా తొట్లలో,బకెట్లలో,డ్రమ్ములలో ఎక్కువ కాలం నీళ్లను నిలువ ఉంచకూడదని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం వలన కలిగే ప్రయోజనాలను గడపగడపకు తిరిగి వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలోని తొట్లను మరియు పాత నీటితో కూడిన కుండలలో నిలువ ఉన్న నీరును పారబోయించడం జరిగిందిఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి,ఉపసర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామియాదవ్,వార్డు సభ్యులు సుర్వి కృష వేణి నరేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,గోధుమగడ్డ భవాని లింగారెడ్డి అంగన్వాడి టీచర్లు సుర్వి ప్రేమలత గుత్త రాణమ్మ,ఎలక్ట్రిషన్ దొల వెంకటేష్,సుర్వి పారిజాత,సంఘ బంధం అధ్యక్షురాలు సుర్వి అలివేలు,ఉపాధ్యక్షురాలు గుండు వైష వి,గ్రామపంచాయతీ సిబ్బంది అంతటి నాగరాజు గౌడ్,ఏర్పుల నాగేష్,ముక్కర్ల బిక్షపతి,ఏర్పుల గాలయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో పోలీసుల వాహన తనిఖీలు - ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన



ఆలేరు జనవరి 2 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం నాడు ఎస్.హచ్.ఓ యాలాద్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్లు,వాహన పత్రాలను పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే జరిగే ప్రమాదాలు,చట్టపరమైన చర్యల గురించి వారికి వివరించారు. నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎస్. హెచ్.ఓ యాలాద్రి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్.ఐ వినయ్,పోలీస్ సిబ్బంది జె.నవీన్,టి.రాజు తదితరులు పాల్గొన్నారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని పోలీసులు కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్**



సంస్థాన్ నారాయణపురం,జనవరి02,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండలం గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ప్రధాన సమస్య అయిన కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై గాయాల పలవుతున్నారు. ఇట్టి సమస్యపై నూతనంగా గెలుపొందిన సర్పంచులు కోతుల నుండి విముక్తి పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస నాయక్ పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. నూతనంగా గెలుపొంది నారాయణపురం మండల కేంద్రంలో వెంటనే కోతుల సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి,లింగస్వామి లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# వీధి దీపాలు అందజేత



వలిగొండ జనవరి 2 (నిజం చెపుతాం) మండలంలోని అరూరు గ్రామపంచాయతీ మూడవ వార్డు మెంబర్ కసరబోయిన మత్స్యగిరి తను సొంత నిధులతో వీధి దీపాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంతరెడ్డి, అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహా యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్, మాజి సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరా కర్, వార్డు మెంబర్లు రేక మత్స్యగిరి, వేముల అనిల్ కుమార్, కేదరి నరేష్-మనీషా, దామర అంజయ్య, జక్కల మత్స్యగిరి, కసరబోయిన వెంకటేశం, నరముల మహేష్, ముక్కాల గణేష్, కొప్పుల మధు, బుర్ర శివ, గ్రామ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


# సిపిఐ 100 ఏళ్ల ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయండి...




**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి**

డిండి జనవరి 02 నిజంచెపుతాం:జనవరి 18న, ఖమ్మం నగరంలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం డిండి సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పేద ప్రజలకు అండ సిపిఐ జెండా, దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు.సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ(%జూ×%) దని అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటితో 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని అన్నారు. గ్రామాల్లో సిపిఐ గ్రామ శాఖల సమావేశాలను నిర్వహించి నూతన సభ్యత్వం,సభ్యత్వ పునరుద్ధరణ చేయాలని అన్నారు.ప్రజల్లోకి పార్టీ నాయకులు శాఖ సమావేశాల ద్వారా పార్టీ చరిత్రను ప్రజలకు తెలిసేలా కార్యకర్తలను చైతన్యం చేయాలని సూచించారు.అనంతరం సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏ.బి.బర్ధన్ 10వ, వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ బర్ధన్ జీవితం సూర్తి దాయకమని ఆయన ఆశయాలకు పునరంకితమవ్వాలని శ్రేణులకు బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ తరుపున సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిసిన నూతన సర్పంచ్ లను, వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు,సోమిడి శ్రీనయ్య,నూనె వెంకటేశ్వర్లు,ఎనమల్ల నవీన్ పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న... మావోయిస్టు పార్టీ లేఖ..



చర్ల జనవరి 2(నిజం చెపుతాం) మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మడవి హెడ్మా ఎన్కౌంటర్ భద్రాది కొత్తగూడెం జిల్లా భద్రాచలం కు చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు నల్లపు దుర్గాప్రసాద్ ప్రమేయం ఉందని మావోయిస్టు పార్టీ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు ఈ ఈ లేఖ కలకలం రేపుతోంది. చర్ల మండలం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆసుపత్రికి తరలింపు కోసం ప్రయత్నం చేసి పోలీసులకు పట్టించి అతనిపై ఉన్న అతనిపై ఉన్న రివార్డు నగదును కాజేసేందుకు ప్రయత్నించినట్లు లేఖలో పేర్కొన్నారు ఈ మధ్యకాలంలో మా పార్టీ హతమార్పిన కాంట్రాక్టర్ మావోయిస్టు పార్టీని మోసం చేసి మా పార్టీకి ద్రోహం చేసినాడు మాకు చేసిన ద్రోహాన్ని స్వయంగా ఒప్పుకున్నాడు అందుజాత మా కోర్టులో శిక్ష వేశామని లేఖలో పేర్కొన్నారు మా దృష్టిలో ఇంకా కొంతమంది కాంట్రాక్టర్లు ఉన్నారు వారికి కూడా త్వరలోనే శిక్ష తప్పదు అడవిలోకి వెళ్ళాము తప్పించుకున్నాము అనే భ్రమలో బతుకుతున్నారు. మా పార్టీ కామ్రేడ్ నీతోనే మీ మధ్యలోనే ఉన్నారు మీకు శిక్ష మీరు ఉన్న దగ్గరే వేస్తాము. మా కామ్రేడ్ హిడ్మా రాజ. కొందరు సభ్యులను మోసం చేసి మాయమాటలు చెప్పి ఆసుపత్రికి అని తీసుకువెళ్లిన కాంట్రాక్టర్ ఎవరు మాకు తెలిసిపోయింది కాంట్రాక్టర్ యొక్క వాయిస్ రికార్డింగ్ మాటలు మా దగ్గర ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు మా కామ్రేడ్స్ ను తీసుకొని వెళ్లేందుకు కార్ కు ఏర్పాటు చేసిన వ్యక్తి ఒక రాజకీయ బ్రోకర్ చర్ల మండలం లో ఉన్నాడు అధికార పార్టీకి చెందిన నల్లపు దుర్గాప్రసాద్ గా మా విచారణలో తెలిసిపోయింది. దూకుపాడు మీదుగా గుండెవాయి మార్గం మధ్యలో వాహనం నుంచి కాంట్రాక్టర్ కి సహాయకుడిగా ఈ ద్రోహి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్లోకి తీసుకొని వెళ్లి శత్రువులకి అప్పగించాడు మా కామ్రేడ్ మరణానికి కారణమైన వారిని ఎవరిని వదిలిపెట్టం ఖబర్దార్ నల్లపు దుర్గాప్రసాద్ నీకు మా కామ్రేడ్స్ ప్రాణభిక్ష పెడితే నువ్వు మా కామ్రేడ్స్ నే చంపిస్తావా.. నీకు మా పగల చేతిలో మరణ శిక్ష తప్పదు పోలీసు బలగాలను మా ఆడవాళ్ళ మీదకు పంపించటం కాదు మీరు పరిపాలించే ప్రజలకు ప్రాణ నష్టం గల కలిగించకుండా చూసుకోండిది 19.12.2025భద్రాచలం వంటి సమూహంలో జరుగుతున్న ప్రదేశంలో జరిగిన హత్య మీ ఇలాకాలో జరిగింది కదా ఇదే మీ పరిపాలన. ప్రజల కోసం పనిచేసే మావోయిస్టు పార్టీని ప్రజాస్వామిక వాదులు. విద్యావంతులు. జర్నలిస్టులు. పౌర హక్కులు మానవ హక్కుల సంఘాలు విప్లవో ద్యమాలు. ఉద్యమాలకు మద్దతు ఇవ్వవలసింది కోరుతున్నామని. మావోయిస్టు విప్లవ పేరుతో లేఖలో పేర్కొన్నారు

# సింగపంగా నరేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన.. జనగాం సర్పంచ్ లోడే రఘు గౌడ్




సంస్థాన్ నారాయణపురం,జనవరి02, (నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన సింగపంగ నరేష్,అకస్మాత్ గా గుండెపోటుతో ఉదయం మ ృతి చెందారు. వారి మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జనగాం సర్పంచ్ లోడే రఘు గౌడ్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం రవి,ఉప సర్పంచ్ సుశీల లక్ష్మయ్య, వార్డ్ మెంబర్స్ చుక్క అశోక్, మంచాల రవి, మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలగోని వెంకటేశం,బొల్లెపల్లి బిక్షపతి, గొందిగళ్ళ యాదయ్య,మహమ్మద్ కాలేక,గడ్డం అంజయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి





డిండి జనవరి 02, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సురికి వినయ్ కుమార్, వట్టెపు శివకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు, భారతదేశానికి స్వాతంత్రం రావాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ భారతదేశానికి స్వాతంత్రంతీసుకురావడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు, నేటికి, నాటికి భారతదేశంలోని విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తూ, ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నటువంటి ఏకైక సంస్థ ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీజురీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హర్షిత, హబీబా, అక్షర, అనూష,కార్తీక్, జీవన్ , కావ్య, సింధు, మౌనిక , నికిల్, జశ్వంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీలో నిలిచిన మురుగునీటిని,వ్యర్థాలను తొలగించిన సర్పంచ్



ఇల్లంతకుంట జనవరి 2(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండి మురికినీరు పేరుకుపోయి దుర్గంధం వస్తుండడంతో శుక్రవారం ఇందిరమ్మ కాలనీని నూతన సర్పంచ్ మామిడి రాజు సందర్శించి వెంటనే స్పందించి సెప్టిక్ ట్యా%శీ%కర్ తెప్పించి డ్రైనేజీలో నిలిచిన మురుగునీటిని,వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం సహాయంతో గ్రామప్రజల ఆరోగ్యం,పరిశుభ్రత పైన ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అందులో భాగంగా గ్రామంలోని అన్ని వాడలలోని డ్రైనేజీలు,పరిసరాలను పరిశుభ్రం చేపిస్తామని అన్నారుకొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి నీరు,వ్యర్థాల వలన అనేక ఆరోగ్యసమస్యలు,ఇబ్బందులు ఎదుర్కొన్నామని సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే తమ కాలనిలో మురికినీరు, వ్యర్థను తొలగించి తమకు ఉపశమనం కల్గించనందుకు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,రాకం సుమన్,ఎర్రోజు దీపికా రవితేజ,సిబ్బంది ఎలుక రాము,తిప్పారపు,శ్రీనివాస్,దాసు,చాంద్,విఠల్,రవి,ధనుంజయ్,రాజు మహిళలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బియ్యం వితరణ



తంగళ్ళపల్లి, జనవరి 2 (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్ లో ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన కేతిక ఎల్లయ్య దినకర్మ కార్యక్రమం ఆదివారం ఉన్నందున మానవతా ద ృక్పథంతో కేటిక ఎల్లయ్య కుటుంబానికి ఇందిరమ్మ కాలనీ మాజీ ఉప సర్పంచ్ అల్వాల సాయిరాం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆపదలో వున్నవారిని ఆదుకోవడమే మానవతా ద ృక్పథం అని ఇందిరమ్మ కాలనీ మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ సభ్యులు కలకుంట్ల రోజా నాగేశ్వరరావు, కమలాకర్, తిరుపతి, కిషన్, వేముల వెంకటేశం, మామిడాల రాజు, నాగరాజు, పోకల శీను, మిల్లర్ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు డాక్టర్ మహేందర్, క ృష హరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు






జనవరి 2 ( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకొని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ని, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ని, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ని, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ని, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహమ్మద్ ని, అలాగే జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి (డి పి ఆర్ ఓ) విషు కుమార్ ని అసోసియేషన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా అధికారులు జిల్లా ప్రజలకు మరియు విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ ృత్తిపరమైన బాధ్యతల్లో జర్నలిస్టులు మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈరోల్ల పురుషోత్తం, కేవల్ రాము, బత్తుల రంజిత్, బోర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిపై సంపూర్ణ హక్కులు భూమి యజమానికే చెందుతాయి - సబ్ కలెక్టర్ అజయ్ కుమార్




ఆదోని, జనవరి : 02 (నిజం న్యూస్ ) రైతుల భూమి పై సర్వ హక్కులు భూమి యజమానికె చెందుతుందని ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి)అజయ్ కుమార్ పేర్కొన్నారుశుక్రవారం ఆదోని మండలం అరేకల్ గ్రామం, గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ హక్కుల పత్రాల స్థానంలో రాజముద్ర తో నూతనంగా రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన వాటికి ముఖ్య అతిథిగా ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్ పాల్గొని పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.., భూమిపై ఉన్న సర్వ హక్కులు భూమి యజమానికే చెందుతాయని, రైతుల భూ హక్కులను భద్రపరిచే ఉద్దేశంతోనే ఈ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని అన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు భద్రత, నమ్మకం కల్పించడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు స్పష్టమైన భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయోజనాలు అందుతాయని తెలిపారు.

# జోగి రమేశ్ కు మళ్లీ కస్టడీ... భార్య, కుమారుడికి నోటీసులు

ఆదోని, జనవరి : 02 (నిజం న్యూస్ ) రైతుల భూమి పై సర్వ హక్కులు భూమి యజమానికె చెందుతుందని ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి)అజయ్ కుమార్ పేర్కొన్నారుశుక్రవారం ఆదోని మండలం అరేకల్ గ్రామం, గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ హక్కుల పత్రాల స్థానంలో రాజముద్ర తో నూతనంగా రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన వాటికి ముఖ్య అతిథిగా ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్ పాల్గొని పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.., భూమిపై ఉన్న సర్వ హక్కులు భూమి యజమానికే చెందుతాయని, రైతుల భూ హక్కులను భద్రపరిచే ఉద్దేశంతోనే ఈ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్టమైన

# నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి కృతజ్ఞతలు

అనపర్తి జనవరి 02 (నిజం చెపుతాం దినపత్రిక )అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తనను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేయడానికి స్వగ ృహానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఫోన్ కాల్స్, వాట్సాప్, సామాజిక మాధ్యమాల ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు పంపిన శ్రేయోభిలాషులు, అభిమానులు, పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారీగా తరలివచ్చిన జనసందోహం కారణంగా కొంతమందిని స్వయంగా కలుసుకోలేకపోయినందుకు ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, దీనిని ఎవరూ అన్యదా భావించవద్దని కోరారు. త్వరలో మరిన్ని ప్రజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరినీ కలుస్తానని స్పష్టం చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న అపారమైన



విశ్వాసం, తనపై ప్రజలు చూపుతున్న అభిమానం, ఆదరణ ఫలితంగానే ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు పేర్కొన్నారు. ప్రజలతో ఉన్న ఈ అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ ఆశయాలకు కట్టుబడి ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మలను ఘనంగా సన్మానించిన జిల్లా అధికారుల సంఘం

మహబూబాబాద్, 02,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల పదోన్నతితో జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ (ఆత్మ) గా వరంగల్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఎడిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,జెడ్పీ సీఈవో పురుషోత్తం,ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహమూర్తి,హార్టికల్చర్ అధికారి మరియాన్న,పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి,డీఎం సివిల్ సప్లై క ృష వేణి,డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్,అగ్రికల్చర్ అధికారులు శ్రీనివాసరావు, మురళి,హార్టికల్చర్ సూపరింటెండెంట్ శ్రీనివాస్,తదితరులు పాల్గొని విజయనిర్మలను శాలువాతో సత్కరించారు ఉద్యోగ జీవితంలో బదిలీలు, పదోన్నతులు సహజమని పేర్కొన్న అధికారులు, ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో విజయనిర్మల



అందించిన సేవలను కొనియాడారు అలాగే, నూతనంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సరితను అధికారులు అభినందించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది జావేద్, ఏవోలు, అన్ని విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజముద్రతో రైతులకు భరోసా

**- నూతన పాస్‌పుస్తకాల పంపిణీకి యువనేత మనోజ్ రెడ్డి శ్రీకారం**

బిక్కవోలు జనవరి 02(నిజం చెపుతాం దినపత్రిక )తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రయోజనాల కోసం పాస్‌పుస్తకాలపై ఫోటోలు ముద్రించి రైతులను ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితులకు భిన్నంగా, రైతులకు స్పష్టత–భరోసా కల్పించే దిశగా రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నల్లమిల్లి మనోజ్ రెడ్డి రైతులకు రాజముద్రతో ఉన్న నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను స్వయంగా అందజేశారు. భూమి హక్కుల విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేకుండా రైతులకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతుల అవసరాలను పక్కన



పెట్టి గత ప్రభుత్వం రాజకీయ లాభాల కోసం పాస్‌పుస్తకాలపై ఫోటోలు ముద్రించిందని, దాని వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలే కేంద్రంగా నిర యాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జనసేన జనంతో మమేకం కావాలి

**- జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులుగా ఎల్పటి వినయ్ కుమార్**

జడ్చర్ల జనవరి 2 (నిజం చెపుతాం)జాతీయ బిసి జనసేన సంక్షేమ సంఘం జనంతో మమేకమై బడుగు బలహీనవర్గాల సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని జాతీయ బీసీ జనసేన సంక్షేమ సంఘం అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ బీసీ జనసేన షాద్ నగర్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశానికి జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులుగా ఎల్పటి వినయ్ కుమార్ నిజం పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఎల్పటి వినయ్ కుమార్ ను జాతీయ బీసీ జనసేన సంఘం కోసం జడ్చర్ల నియోజకవర్గం వర్గానికి అధ్యక్షులుగా నియమించినట్లు కత్తి చంద్రశేఖరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలో బీసీ జనసేన సంఘం బలోపేతానికి తన వంతు క ృషి చేయాలని సూచించారు. ఈ



గురుదరమైన బాధ్యతలు తనపై పెట్టినందుకు కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు తన వంతు సహకారం అందిస్తానని జడ్చర్లలో బీసీ జనసేన ఏర్పాటుకు అన్ని విధాల బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తానని జర్నలిస్టు వినయ్ కుమార్ తెలిపారు..

# గురుకుల విద్యార్థులకు ధాత్రి ట్రస్ట్ ఉచిత స్టడీ మెటీరియల్

**- పేద విద్యార్థుల విద్యాభివృద్ధే ధాత్రి లక్ష్యం**

**- ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సబ్బెళ్ళ కృషారెడ్డి**

అనపర్తి జనవరి 02 (నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా అనపర్తి : పేద విద్యార్థుల విద్యాభివ ృద్ధే ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ అధ్యక్షుడు సబ్బెళ్ళ క ృషా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్.ఎన్.పురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ బుక్స్‌ను పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆర్థిక సహకారంతో రూపొందించిన పుస్తకాలను క ృషా రెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన కుమారుడు సురేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ గత నాలుగు సంవత్సరాలుగా ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా చదువుకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని చెప్పారు. పేద



విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యాసామగ్రి అందించడం ధాత్రి ట్రస్ట్ ముఖ్య ఉద్దేశ్యమని, భవిష్యత్తులో మరింత విస్త ృతంగా సేవా కార్యక్రమాలు చేపడతామని సబ్బెళ్ళ క ృషా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురకాసుల శివ, లక్ష్మీ నరసాపురం గ్రామ ఉపసర్పంచ్ శ్రీనూ, ట్రస్ట్ ప్రత్యేక ఆహ్వానితులు గుడిమెట్ల వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, మంత్రి అప్పారావు కర్రిగంగరాజు, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు పులగం శివారెడ్డి, కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మల్లిడి శివకుమార్ రెడ్డి, ట్రెజరర్ నల్లమిల్లి శివ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో నర్సంపేట మోడల్ ప్రభుత్వ పాఠశాల గ్రంథాలయానికి రూ.10 వేల విలువైన పుస్తకాల అందజేత





నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జనవరి 2(నిజం న్యూస్)బ్లూమ్ విత్ బుక్స్ %--% లెర్న్ అండ్ హెల్ప్ గ్రూప్ సహకారంతో లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో నర్సంపేట మోడల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి రూ.10,000 విలువైన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కొర్ర సారయ్య, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణిలు హాజరయ్యారుఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎంఈఓ కొర్ర సారయ్య మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో గ్రంథాలయాల పాత్ర అమూల్యమని అన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితమవకుండా గ్రంథాలయాల్లోని వివిధ రకాల పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థుల్లో స ృజనాత్మకత, విమర్శాత్మక ఆలోచన, భాషా నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల అభివ ృద్ధికి బ్లూ విత్ బుక్స్ సేవాసంస్థ సహకారం ఎంతో అవసరమని ప్రశంసించారు. లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ పుస్తకాలు తన జీవితాన్ని ఎలా మార్చాయో విద్యార్థులతో పంచుకున్నారు. పేదరికం నుంచి ఎదిగిన తన ప్రయాణంలో గ్రంథాలయాలే తనకు మార్గదర్శకులని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో సజీవమైన గ్రంథాలయం ఉండాలని, ప్రతి విద్యార్థి రోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. చదవడం ఒక అలవాటు కాదు, అది ఒక ఉద్యమమని అన్నారు. కాసుల శోభారాణి మాట్లాడుతూ పిల్లల్లో చిన్ననాటి నుంచే చదవాలనే ఆసక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి నుంచే పుస్తకాలతో స్నేహం మొదలైతే పిల్లల భవిష్యత్తు మరింత వెలుగవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లలను గ్రంథాలయాల వైపు నడిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి అధ్యక్షత వహించారు. గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన బ్లూమ్ విత్ బుక్స్ వారికి, లీడ్ సేవాసంస్థలకు ఆమె క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, సురేందర్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా పెన్షనర్ల లైఫ్ సర్టిఫికేట్ల స్వీకరణ

**- జిల్లా ఖజానాధికారి ఏ గణేష్.**

కాకినాడ, జనవరి 2 (నిజం ప్రతినిధి): ఫైనాన్స్ డిపార్టుమెంట్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ పింఛనుదారుల వార్షిక జీవన ప్రమాణ ధ ృవీకరణ పత్రాలను ( లైఫ్ సర్టిఫికేట్లు) జనవరి 1 2026 నుంచి “జీవన్ ప్రమాణ్ పోర్టల్” ద్వారా తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఖజానా మరియు లెక్కల అధికారి, కాకినాడ ఎ. గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పింఛను దారులు తమ వార్షిక జీవన ప్రమాణ ధ్రువీకరణ పత్రాలను “జీవన్ ప్రమాణ్” పోర్టల్ లో కానీ, పింఛనర్ల వ్యక్తిగత సి.యఫ్.ఎమ్.ఎస్. (సి ఎఫ్ ఎం ఎస్) లాగిన్ ద్వారా కానీ, లేదా ఏదైనా ఖజానా కార్యాలయంలో కానీ సమర్పించవచ్చునని ఆయన తెలిపారు. ఇందుకు పింఛనర్ల ఆధార్, మొబైల్ నంబర్ (ఓటిపి కోసం), పి.పి.ఒ. నంబరు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు సరిచూసుకోవలసి ఉంటుందన్నారు. ఫిబ్రవరి నెలఖారులోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని, లేకుంటే ఏప్రిల్ 1 న ఇచ్చే మార్చి నెల పెన్షన్ నిలిపి వేయబడుతుందని ఈ విషయమును పెన్షనర్లు గమనించాలని కోరారు. ఇందుకు కాకినాడ జిల్లా పరిధిలో కాకినాడ డివిజనల్ ఖజానా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని, అలాగే పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, తుని, మరియు జగ్గంపేట ఉప ఖజానా కార్యాలయాలలో కూడా అందుబాటులో ఉంచామని జిల్లా ఖజానా అధికారి గణేష్ తెలిపారు.

# అయ్యప్ప పంబరట్టు’ వేడుకలు-

మహాదేవపూర్,జనవరి 2 (నిజం న్యూస్) అయ్యప్ప నామస్మరణతో సూరారం గ్రామం మారుమోగింది. అయ్యప్ప మాలధారణ భక్తులతో శుక్రవారం సందడిగా మారింది. అయ్యప్ప పంబారట్టు (జలక్రీడ) సమీపంలోని గోదావరిలో కన్నులపండువగా జరిగింది. జల క్రీడలో భాగంగా అయ్యప్ప స్వామికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, బస్వం, పంచదార, గంధం, పసుపుతో అభిషేకం చేశారు. జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం



అర్చకులు వంగల సత్యనారాయణ చారి మరియూ నాగరాజు శర్మ వేదమంత్రోచ్చరణల నడుమ అయ్యప్పస్వామిని కొలుస్తూ పాలు, పెరుగు, నెయ్యి, భస్మం(విభూది), పంచదార, చందనం, పసుపు, పండ్లు, తేనె, జలంతో వందలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో అభిషేకం చేశారు. అభిషేక సమయంలో ఆకాశంలో గరుడ పక్షులు సంచరించడంతో అయ్యప్పస్వామి

సూరారం గ్రామంలో శుక్రవారం అయ్యప్ప పంబారట్టు ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబానదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో ఉత్సవాలు జరిపారు. సూరారం గ్రామం సమీపంలోని మేడిగడ్డ గోదావరిలో శుక్రవారం మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 3.30 గంటల వరకు అయ్యప్ప పంబారట్టు(జల క్రీడ) ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సమీపంలోని ఏర్పాటు చేసిన వేదికపై అయ్యప్ప విగ్రహాన్ని ప్రతిష‘ంచి శివాకేశవ ఆలయ

గరుడ రూపంలో వేడులకను తిలకించేందుకు వచ్చాడని చేతులు జోడించి స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్మరించారు. కేరళలోని పంబా నదిలో అయ్యప్ప స్వామికి చేసే విధంగా, స్థానికంగా గోదావరి లేదా నదులలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమం. ఇది అయ్యప్ప భక్తికి, ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టం. శబరిమల యాత్రకు వెళ్లే ముందు, లేదా యాత్ర తరువాత భక్తిని చాటుకోవడానికి, ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.

# పలిమెలలోవాడ వాడకు పాలకవర్గం..

**- మంత్రి ఆశీర్వాదంతో అభివ ృద్ధి పథంలోకి పలివెల పంచాయితీ.**

**- గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం, సర్పంచ్ జివ్వాజి పుష్పలత.**

మహాదేవపూర్, జనవరి 2 (నిజం న్యూస్) రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో, పలిమెల గ్రామ పంచాయితీ అభివ ృద్ధి పదంలోకి తీసుకువెళ్తామని, త్వరలో గ్రామంలోని ప్రతి వాడ వాడకు పంచాయతీ పాలకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం దిశగా సందర్శించడం జరుగుతుందని పలివెల సర్పంచ్ జివ్వాజి తిరుపతి పుష్పలత అన్నారు. శుక్రవారం రోజు పలివెల గ్రామపంచాయతీ కార్యాలయంలో, కార్యవర్గంతో పాటు పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలు, అభివ ృద్ధి ప్రణాళిక,కై సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జివ్వాజి తిరుపతి పుష్పలత మాట్లాడుతూ, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామ పంచాయితీ అభివ ృద్ధి పథంలోకి ముందు వరుసలో ఉండేలా చేయడమే ఒక లక్ష్యంగా ముందుకు వెళ్లడం



జరుగుతుందని అన్నారు. పంచాయతీ అభివ ృద్ధి తోపాటు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు వాడ వాడ కుసర్పంచ్ పాలకవర్గం, అనే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని, ప్రజల సమస్యలు గ్రామ అభివ ృద్ధి కొరకు ప్రత్యేకంగా సర్పంచ్ మరియు పాలకవర్గం, గ్రామంలో సందర్శించి తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు.

**గ్రామ అభివ ృద్ధికి ప్రజల సహకారం, సర్పంచ్ జివ్వాజి పుష్పలత..**

ప్రజలకు నిష్పక్షమైన పాలన అందించడమే లక్ష్యంగా, గ్రామ ప్రజల సహకారంతో పంచాయితీ పాలకవర్గం, సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తుందని తెలిపారు. త్వరలో పంట పొలాల్లో వెళ్లే గోదావరి రోడ్డు పనులు ప్రారంభం కానుందని, రోడ్డు నిర్మాణం కొరకు రైతులు ప్రజలు సహకరించాలని, అలాగే ఇతర గ్రామ అభివ ృద్ధికి సంబంధించిన పనులతో పాటు, పారిశుద్ధ్యం,మంచినీరుగ్రామంలో రహదారుల ఏర్పాటుకు, సాధ్యమైనంత త్వరలో, మంత్రి గారి ఆశీర్వాదంతో ముందుకు సాగడం జరుగుతుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీధర్ ఉపసర్పంచ్ కామేశ్వరి, వార్డు సభ్యులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పలిమెల బిఆర్ఎస్ నూతన అధ్యక్షునిగా ఆలం.





**- ఎల్కేశరం బిఆర్ఎస్ గ్రామ శాఖ నియామకం.**
**- బి ఆర్ ఎస్ గ్రామ శాఖ,చేయూత.**

మహాదేవపూర్ జనవరి 2 (నిజం న్యూస్) మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గం ఇన్చార్జి పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో, పరిమళ మండల బిఆర్ఎస్ అధ్యక్షుని నియమించడం జరిగింది. శుక్రవారం రోజు పుట్ట మధుకర్ కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా పలిమేల మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా,అలం సత్యనారాయణ ను నియమించడం జరిగిందని ప్రకటించారు, పుట్ట మధుకర్ మాట్లాడుతూ ఈరోజు డబ్బు గెలిచిందని, కానీ ఎల్లప్పుడూ డబ్బు పనిచేయదు అన్న విషయాన్ని గమనించాలని, ధన బలం లేకుండా నిజాయితీతో గెలిచిన వాళ్ళు అనేక మంది ఉన్నారని వారిని సూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు, ఎవరు నిరాశ పడవలసిన అవసరం లేదని పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, భరోసా కలిగిస్తూ, రాబోయే రోజుల్లో వి.ఆర్.ఎస్ కాలమే, మున్సిపల్ మరియు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులే గెలుస్తారని, అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఎల్కేశరం బిఆర్ఎస్ గ్రామ శాఖ నియామకం.**

మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామ శాఖ బిఆర్ ఎస్ అధ్యక్షునిగా రాళ్ల బండి సంపత్, నువ్వు ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం రోజు మాజీ అధ్యక్షుడు తో పాటు, కార్యకర్తల మాజీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకుల సమక్షంలో, నూతన కార్యవర్గానికి ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షుడిగా గాడి పెల్లి మల్లేష్, యూత్ అధ్యక్షుడిగా రాకేష్ ఉపాధ్యక్షుడిగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలికేశ్వరం గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు యువజన విభాగం తో పాటు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ గ్రామ శాఖ,చేయూత.**

ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు, గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. గ్రామానికి చెందిన గద్దె రమేష్ మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, పలు రకమైన నిత్యవసర సరుకులను, యువజన శాఖ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీఆర్ఏ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్నేరు పాలేరు లింకు కాలువను రద్దు చేయాలి

**- గార్ల మండల జెఏసి (అఖిలపక్ష కమిటీ) డిమాండ్.**

గార్ల, జనవరి 02,నిజం న్యూస్:-మున్నేరు - పాలేరు లింకు కాలువను రద్దు చేయాలని గార్ల మండల జెఏసి (అఖిలపక్ష కమిటీ) ఏకగ్రీవ తీర్మాణం చేసి, ఈ మేరకు శుక్రవారం తీర్మాణ పత్రాన్ని గార్ల మండల తహాశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు శ్రీరామ్ కు అందజేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం పూర్తిగా ఏజన్సీ మండలమని, ఈ మండలంలో సుమారుగా 90 శాతం జనాభా వర్షాధార వ్యవసాయముపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఇందులో అత్యధిక శాతం గిరిజనులు, పెద రైతులు, కూలీలు వున్నారు. ఈ మండలంలో రైతులు చిన్నచిన్న చెరువులు, కుంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు.ఏజెన్సీ గిరిజన ప్రాంత భూముల్లో మున్నేరు - పాలేరు లింకు కాలువను త్రవ్వుతూ , ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సాగు నీరు త్రాగు నీరు అందించకుండా అన్యాయానికి గురి చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభల ఆమోదం గాని, ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరపకుండా మున్నేరు - పాలేరు లింకు కెనాల్ ఏర్పాటుకు జీవోను ఇచ్చి అకస్మాత్తుగా గిరిజన రైతుల భూముల్లో సర్వేలు చేస్తూ గిరిజన ప్రజలను, గిరిజన రైతులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. గార్ల మండలంలోని రాజకీయ పార్టీలు, ప్రజా



సంఘాలు, రైతు సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు జేఏసి (అఖిల పక్షము) సమావేశము ఏర్పరచుకొని ఈ క్రింది విషయాలపై ఏకగ్రీవముగా తీర్మానించు కోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసి నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, విశ్వ జంపాల, కత్తి సత్యం, జంపాల వెంకన్న, గూగులోత్ సక్రు, సిద్దబోయిన వెంకట్రావు, పానుగంటి రాధా క ృష , కందునూరి ఈశ్వర్ లింగం, మహమ్మద్ షఫీ, శీలంశెట్టి రమేష్, అలువల రామక ృష , ఇగ్రి రవి, అందనాల రాజీవ్, బానోత్ సక్రు, అంబటి వీరాస్వామి, జి. నాగయ్య, గూగులోత్ దేవా తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

జడ్చర్ల జనవరి 2, (నిజం చెపుతాం) ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం శుక్రవారం మొదటిరోజు పదో వార్డులో నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి కోనేటి పుష్పలత చైర్ పర్సన్ మరియు జి లక్ష్మారెడ్డి కమిషనర్ మరియు స్థానిక కౌన్సిలర్ కుమ్మరి రాజు మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో రోడ్ల పరిశుభ్రత, డ్రైనేజీలను శుభ్రం చేయడం, మరియు వార్డులలో ఉన్న 10 శాతం ల్యాండ్ గుర్తించి వాటిని శుభ్రం చేయడము బౌండరీస్ ఫిక్స్ చేయడం జరిగినద ప్రతి వార్డులో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రతిరోజు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలియజేయడం జరిగినది



# జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి పిలుపు**
**- మాజీ సిపిఐ రాష్ట్రం కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు**

తొర్రూరు టౌన్ జనవరి 02(నిజం చెప్పుతాం) నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూరు మండల కౌన్సిల్ సమావేశం పెరబోయిన కిరణ్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి వ ాట్లాడుతూ 5 ఐదు లక్షల మందితో జనవరి 18న ఖమ్మం పట్టణం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది సభ నిర్వహించబోతున్నామని తొరూరు ప్రాంతం నుండి వందలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు 100 సంవత్సం ాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు నాడు స్వాతంత్రోద్యమం మరియు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి ప్రజల కోసం అనునిత్యం ఉద్యమిస్తుంది సిపిఐ అన్నారు భూ పోరాటాలు నిర్వహించి వేలాదిమంది ప్రజలకు ఇంటి స్థలాలు పంచిన చరిత్ర సిపిఐదే అన్నారు ఈ ప్రాంతంలో దొరల కు వ్యతిరేకంగా పోం ాడి ప్రజలకు అండగా ఉందన్నారు కేంద్రంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై అనునిత్యం ఉద్యమిస్తూ ముందుకు పోతుందన్నారు

ఖమ్మం లో జరిగే సిపిఐ బహిరంగ సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా రాబోవు బహిరంగ సభలో చర్చించి ఉద్యమిస్తామన్నారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఉద్యమాలను ఆపాలని చూస్తున్నారని వారికి పతనం తప్పదన్నారు ప్రజలంతా తిరగబడి వచ్చే ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలన్నారు తొర్రూరు ప్రాంతం నుంచి సిపిఐ శతాబ్ది సభకు వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవాధ్యక్షులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, గూడేల్లి ఎల్లయ్య, బూరుగు యాదగిరి, మందపురి శ ్యాంసుందర్, సైరెడ్డి నరసింహారెడ్డి, దొనక యాకయ్య, కోటగిరి చైతన్య,బొల్లు వెంకన్న, పల్లె సైదులు తదితరులు పాల్గొన్నారు.




# తహశీల్దార్ కార్యాలయం సందర్శించిన జిల్లా కలెక్టర్

జడ్చర్ల జనవరి 2, (నిజం చెపుతాం)రాజాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించారు. తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ విజయేంద్ర బోయికి మహబూబ్ నగర్ ఆర్డీవో నవీన్ కుమార్, రాజాపూర్ తహశీల్దార్ రాధాక ృష పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో కలెక్టర్ విజయేంద్ర బోయి రికార్డులను పరిశీలించారు.



# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో.. సానిటేషన్ స్పెషల్ డ్రైవ్





రామగుండం జనవరి 2, (నిజం న్యూస్)రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో.. నగరంలో..సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు 2.3,25, 26,27 డివిజన్ లలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అక్బర్ నగర్,ముబారక్ నగర్,శాలపల్లి,క ృషా నగర్, న్యూ పోరట్ పల్లి, మల్కాపూర్ రోడ్డు,శ్రీ నగర్ కాలనీ రాజీవ్ రహదారి తదితర ప్రాంతాల్లో సామూహికంగా ఊద్చే కార్యక్రమంతో పాటు,రోడ్ల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు,తుప్పలను జె సి బి,బ్లేడ్ ట్రాక్టర్ల తో తొలగించారు.ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ట్రాక్టర్ లతో తరలించారు.మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు.బ్లీచింగ్ చల్లారు.రామగుండం రైల్వే ఓవర్ బ్రిడ్జ్,అండర్ బ్రిడ్జ్ రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము ను ఊడ్చి శుభ్రం చేశారు.అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి క్షేత్ర స్థాయిలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు.నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్,మెప్మా సి ఓ లు ఊర్మిళ,శ్వేత,జవాన్లు సోమేష్,ముదా%శీ% తిరుపతి,ఉమా మహేశ్వర్,బండారి రవి ఎల్,అశోక్, సుగుణాకర్,యూసఫ్, సారయ్య,సంపత్, దయానంద్,ఆర్ పి లు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జండా ఎగరవేయాలి

తొర్రూరు జనవరి 02 (నిజం చెప్పుతాం)రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన శుక్రవారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 4,6 వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా సోమేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలు అభివ ృద్ధి జరుగుతాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అభివ ృద్ధి జరగలేదని, ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డిలు కోట్లాది రూపాయలు మంజూరు చేసి మున్సిపాలిటీలో అభివ ృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలోని అన్ని



వార్డులతోపాటు చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, గంజి విజయపాల్ రెడ్డి, చాపల బాపురెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య,జలకం శ్రీనివాస్, జీనుగా సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్, మల్లారెడ్డి, జలకం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులకు,కోటి పది లక్షల రూ.మంజూరు..





**- ఉత్సవ కమిటీ సభ్యులు**

రామగుండం జనవరి 2, (నిజం న్యూస్)రామగుండం శశానసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సుమారు..ఒక కోటి పదిలక్షల రూపాయల వ్యయంతో..అంతర్గాం మండలంలోని గోలివాడ శివారులో స్వయంబు వెలసిన శ్రీశ్రీశ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర అభివ ృద్ధి పనుల ప్రారంభం. జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు గిట్ల శంకర్ రెడ్డి మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభం అయినవి.ఈ పనులు త్వరిత గతిన పూర్తి చేసి,జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన సమయానికి పూర్తి చేసి ఉత్సవ కమికి అమ్మవారి భక్తులకు సహకరించాలని ఎమ్మెల్యే సదరు గుత్తేదారులకు సూచించడం జరిగింది. కాగా,ఇంత పెద్దమొత్తంలో.. నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకి ఉత్సవ కమిటీ సభ్యులు క ృతజ్ఞతలు తెలియజేసారు.

# శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ..

రామగుండం జనవరి 2,( నిజం న్యూస్)గోదావరిఖని,సప్తగిరి కాలనీ స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్□ను రామగుండం పోలీస్ కమిషనర్ సి.పీ.అంబర్ కిశోర్ ఝా (ఐపీఎస్)పంపిణీ చేశారు.మొత్తం 18 మంది విద్యార్థులకు నాసా రూపొందించిన ప్రత్యేక కిట్స్□ను అందజేశారు.ఈ సందర్భంగా..కమిషనర్ విద్యార్థులతో మాట్లాడుతూ,వారు నాసా ప్రాజెక్ట్ "గెలాస్టిక్స్ కాలనీ-ఫ్యూచర్స్టిక్ సెటిల్మెంట్ విత్ ఇన్ ద గెలాక్సీ"(థీమ్:స్పేస్ కాలనీ)లో మరింత మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.చిన్న వయసులోనే అంతరిక్షంపై అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను ఆయన అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త




పరిజ్ఞానాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు.భూమి నివాసయోగ్యం కాని పరిస్థితులలో అంతరిక్ష వాతావరణంపై అవగాహన పెంచుకోవడం భవిష్యత్తులో ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం నాసా ప్రత్యేకంగా తయారుచేసిన టీషర్టులు,పెన్లు,నోట్□బుక్లు విద్యార్థులకు అందజేసి వారిని ప్రోత్సహించారు.కార్యక్రమంలో..పాఠశాల అకాడమిక్ డీన్ వెంకటస్వామి,సి-బ్యాచ్ ఇన్□చార్జ్ అనిల్,నాసా ఇన్□చార్జ్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య మేడం,జోనల్ ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు అభినందించారు.

# రూటు మార్చిన వసూళ్ల కింగ్, 15 వందలు వసూళ్లు

- వసూళ్లు లేకుంటే ఇసుక పోసేది లేదు, పలుగుల ఎనిమిదిలో దౌర్జన్యం.
- లారీల డ్రైవర్లకి ముడి పెట్టి, వారి నుండే వసూళ్ల.
- ఎక్కడ చెప్పినా, అదనపు వసూళ్లు ఇవ్వాల్సిందే పలుగుల 8 తీరు.
- జల వరుణుల శాఖ ఫిర్యాదుతో, లెక్కచేయని కాంట్రాక్టర్లు.
- వసూళ్ల రేటు దించారు కానీ వసూలు ఆపలేదు.
- వసూళ్లపై టీజీఎండిసి,అధికారులు సిబ్బంది పరోక్ష సహాయం.





మహాదేవపూర్, జనవరి 2( నిజం న్యూస్) అక్రమ వసూళ్లలో ఆరి తేరిన, పలుగుల 8 ఇసుక క్వారీ ఎవ్వరు చెప్పిన, వసూళ్లను మాత్రం ఆపే ప్రసక్తి లేదని 3000 అక్రమ వసూళ్ల నుండి, సగానికి వచ్చి ప్రస్తుతం 1500 లారీకి చొప్పున వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తుంది. గత సంవత్సరం మార్చి నెల నుండి ప్రారంభమైన ఈ ఇసుక క్వారీ, కాంట్రాక్టర్ మరియు పీజీఎండిసి సిబ్బంది అధికారుల, చీకటి ఒప్పందంతో, లక్షల రూపాయలు అక్రమ వసూళ్ల చేసి సొమ్ము చేసుకుంది, లారీ డ్రైవర్ల నుండి అక్రమ వసూళ్లకు సంబంధించి అనేక సాక్షాలు తెరపైకి వచ్చిన, టీజీఎండిసి శాఖ పలుగుల ఎనిమిది ఇసుక క్వారీకి మందలించిన దాఖలాలు కూడా లేకుండా పోయింది. కాంట్రాక్టర్ మరియు శాఖ సిబ్బంది అధికారుల ఒప్పందంతో, దర్జాగా వసూళ్ల పర్వం నాటి నుండి నేటి వరకు కొనసాగిస్తుంది. తాజాగా లారీ డ్రైవర్ల యూనియన్ జలవరణంల శాఖకు ఫిర్యాదుతో, వసూళ్లలో రేటు తగ్గించిందే తప్ప వసూళ్లు ఆ ఆపకపోవడం, టీజీఎండిసి వసూళ్లకు సహకరిస్తుందని స్పష్టంగా కనబడుతుంది.

**వసూళ్లు లేకుంటే ఇసుక పోసేది లేదు, పలుగుల ఎనిమిదిలో దౌర్జన్యం.**

పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ కాంట్రాక్టర్ అదనపు వసూళ్ల పేరుతో, శాఖలకు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి పని చేయడం అనేది, ఈ కాంట్రాక్టర్ వద్ద ఏలాంటి నిబంధనలు లేవు, గత సంవత్సరం మార్చి నెల నుండి ప్రారంభమైన ఈ ఇసుక క్వారీ, అక్రమ వసూళ్లకు కింగ్ పలువుల 8 గా మారింది, అదనపు వసూళ్లకు తల వంచని లారీ డ్రైవర్లకు, పడిగాపులు ఖాయం చేసి, దిక్కు లేకపోవడంతో, డ్రైవర్లు 1500 రూపాయలు ఇచ్చి లారీల్లో ఇసుక నింపుకొని వెళ్లేలా చేస్తూ దౌర్జన్యాన్ని కొనసాగించడం జరుగుతుంది ఈ ఇసుక క్వారీ కాంట్రాక్టర్. ప్రస్తుతం ఈ క్వారీ కాంట్రాక్టర్ తెలివికి సలాం కొట్టాల్సిందే, కాంట్రాక్టర్ మరియు టీజీఎండిసి సిబ్బందికి, సంబంధం లేకుండా, లోడింగ్ కు వచ్చిన 10 లేదా 15 లారీ డ్రైవర్లలో ఒకరికి ఎంచుకొని, మిగతా లారీల వద్ద నుండి ఆ డ్రైవర్ 1500 చొప్పున వసూలు చేసి, కాంట్రాక్టర్ సిబ్బందికి వసూళ్ల డబ్బు అందించేలా, చేసి అక్రమ వసూళ్ల పర్వాన్ని కొనసాగించడం జరుగుతుంది.

**జల వరుణుల శాఖ ఫిర్యాదుతో, లెక్కచేయని కాంట్రాక్టర్లు.**

పలుగుల ఇసుక క్వారీ కాంట్రాక్టర్, రెచ్చిపోయి వసూళ్ల పర్వానికి, నాటి నుండి నేటి వరకు వెనకడుగు వేయకుండా, టీజీఎండిసి శాఖ పరోక్ష మద్దతుతో తమ వసూళ్లను మాత్రం ఆపడానికి ససే మీరా అనడం జరుగుతుంది. డిసెంబర్ 24వ తేదీన రాష్ట్ర లారీ అసోసియేషన్ సభ్యులు, అదనపు వసూళ్లపై జల వనరుల శాఖ, కార్యదర్శి శ్రీధర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఈ క్వారీ మాత్రం ఎవరికి ఫిర్యాదు చేసిన తమకు ఏమి కాదని, శాఖ అంతర్గత ఒప్పందం, అధికారులు తమకు ఎలాంటి, అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోరు అని బలమైన నమ్మకం, జల వనరుల శాఖ సెక్రటరీ ఆదేశాలకు కూడా లెక్క లేకుండా పోయింది.ఏ శాఖ ఉన్నత అధికారికి ఫిర్యాదు చేసిన, తమ వద్ద లెక్క లేదంటూ, అదునపు వసూళ్లలో లో "నో కాంప్రమైజ్" అంటూ, ప్రతి లారీకి 1500 రూపాయల చొప్పున అదనపు వసూళ్లను కొనసాగించడం ఆశ్చర్యం.

**వసూళ్ల రేటు దించారు, కానీ వసూలు ఆపలేదు.**

ప్రభుత్వ ఆదేశాలకు లోబడి ఇసుక రవాణా కొరకు వస్తున్న లారీల నుండి, లోడింగ్ చార్జీలు వేబిళ్ళ పేరుతో అదనపు వసూళ్లపై, ఆగ్రహించిన లారీ అసోసియేషన్ జల వనరుల శాఖ సెక్రెటరీ శ్రీధర్ కు ఫిర్యాదు కూడా, ఉపయోగం లేకుండా పోయింది. మాపై ఫిర్యాదు చేస్తారా, మీకు ఎంత దమ్ము ధైర్యం, ఎన్ని ఫిర్యాదులు చేసిన, వసూళ్లు ఆపేది లేదు, గతంలో తీసుకున్న అదనపు వసూళ్లలో, సగం వసూళ్ల రూపాల్లో తగ్గించి, అయినా వసూలు చేయడం, ఆపేది లేదంటూ డీడీలు కట్టిన ఇక్కడ మాత్రం 1500 ఇవ్వాల్సిందే, లేదంటే నిరీక్షణ ఖాయం అంటూ, అక్రమ వసూళ్ల పై చర్యలు తీసుకుంటామన్న జల వనరుల శాఖ ఆదేశాలకు లెక్కచేయకుండా, వసూళ్ల రేటు తగ్గించి, 1500 చొప్పున లారీకు వసూలు చేయడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

**వసూళ్లపై టీజీఎండిసి, అధికారులు సిబ్బంది పరోక్ష సహాయం.**

పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ, అక్రమ వసూళ్ల వెనుక గతం నుండి నేటి వరకు టీజీఎండిసి అధికారి మరియు సిబ్బంది పరోక్ష మద్దతుతోనే, వసూళ్లు కొనసాగడం జరుగుతుందని, చెప్పాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ఉన్నత అధికారి ఆదేశాలను లెక్కచేయకుండా పలువుల 8 అక్రమ వసూళ్లను కొనసాగిస్తుంటే, సంబంధిత శాఖ అధికారి సిబ్బంది, తమకేమీ తెలవనట్టుగా వ్యవహరించడం, పరోక్షంగా వసూళ్లు చేసి ఇస్తున్నారు అని చెప్పడంలో, దీనికంటే సాక్ష్యం మరొకటి లేదు, జల వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, తక్షణమే టీజీఎండిసి సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకుంటేనే అక్రమ వసూళ్ల వ్యవహారం ఆగుతుంది. లేదంటే లారీ డ్రైవర్ల లు ఇసుక రవాణాకు, అడ్డుకట్ట వేస్తే రాష్ట్ర ఆర్థిక ఖజానాకు నష్టం వాటిల్లినట్టే, అక్రమ వసూళ్లను కొనసాగిస్తున్న పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ, కాంట్రాక్ట్ రద్దుచేసి వారికి పరోక్షంగా మద్దతిస్తున్న, టీజీఎండిసి సిబ్బంది అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పట్టణ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం
- జనవరి 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ
- పట్టణాలలో ఓటర్ జాబితా పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



రామగుండం జనవరి 1,(నిజం న్యూస్)పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో.. తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు(పెద్దపల్లి మంథని,సుల్తానాబాద్)1 మున్సిపల్ కార్పొరేషన్ (రామగుండం)కలిపి, మొత్తం124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు.ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో, జనవరి 6న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కూచిపూడిలో గిన్నిస్ వరల్డ్ రికార్డు



రామగుండం జనవరి 2, (నిజం న్యూస్ )హైదరాబాద్ లోని, ఈ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన భారీ కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ చైతన్య స్కూల్,గోదావరిఖని కు చెందిన విద్యార్థినులు వి.మాన్విత మరియు ఎ.శైషిక గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన బృందంలో భాగస్వాములై అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. నాట్యాచార్యులు దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో..కఠిన సాధనతో కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభను కనబరిచి,ఈ అంతర్జాతీయ గుర్తింపును పొందారు. సంప్రదాయ నృత్య కళలో చిన్న వయసులోనే ఇంతటి ఘనత సాధించడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నాగరాజు,ఇన్‌చార్జ్ అనిల్ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విజయం పాఠశాలకు, పట్టణానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# మండల ప్రజా పరిషత్ పాఠశాలను సందర్శించిన సర్పంచ్



చందుర్తి, జనవరి 02(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు కిష్టంపేట "మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల" ను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మొకాన పెల్లి దేవరాజు మాట్లాడుతూ, కిష్టంపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం మొట్టమొదటి సరిగా గ్రామం లో ఉన్న పాఠశాలను సందర్శించి 4 వ తరగతి విద్యార్థుల కు పేపర్ ప్యాడ్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎలాంటి అవసరం వచ్చిన నేరుగా తానని సంప్రదించాలని కోరారు . అదే విదంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యత తో కూడిన భోజనాన్ని అందించాలని తెలిపారు.గ్రామ ప్రజలకు ప్రతి రోజు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉగిలే (పెద్దోళ్ల) శ్రీనివాస్,నాయకులు డాక్టర్ కరీం,నాగుల రవి,భైరగోని గోపి, కంబోజి తిరుపతి, కోమటి రెడ్డి శ్రీను, నాగిరెడ్డి, సత్తి రెడ్డి, పరమేష్, పోవారి గణేష్,బాణాల లక్ష్మ రెడ్డి, పోవారి మహేష్,కొమురయ్య, లక్ష్మి రాజం, తదితరులు పాల్గొన్నారు.

# ఓ సి క్లబ్ పేరుతో చలామణిలో ఉన్న ప్రభుత్వ క్లబ్

- స్వాధీన జాప్యంపై చర్యలు తీసుకోవాలి
- అడిషనల్ కలెక్టర్ ను కోరిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి



మహబూబాబాద్,02,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల ఓసి క్లబ్ లు వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా సమస్యను అడిషనల్ కలెక్టర్ కు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి విన్నపిస్తూ వెంటనే క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలన్నారు కొంతమంది కబ్జా చేయాలని చూస్తున్నారని నాడు టిఆర్ఎస్ హయాంలో కొంతమంది ప్రజా ప్రతినిధులు వేరే పేరుతో అక్రమంగా కబ్జా చేయాలని చూస్తే నాడు మున్సిపాలిటీ కౌన్సిల్ లో మరియు ప్రజాక్షేత్రంలో అది ముమ్మాటికి మున్సిపాలిటీ ప్రభుత్వానిదే అని పోరాటం చేసిన విషయం విన్నపించారు సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమించామని దీక్షలు ఆందోళనలు చేశామని ముఖ్యంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ మరియు ఎంపీ బలరాం నాయక్ దృష్టికి తీసుకువచ్చామని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువచ్చామని చెప్పారు వందల కోట్ల విలువైన ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజల బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కోరారు కళాక్షేత్రం మరియు ఎడ్యుకేషనల్ హబ్ ఇండోర్ స్టేడియం లాంటివి ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వీరవెల్లి రవి ఎండి మహమూద్ గార రవిచంద్రబోస్ పాల్గొన్నారు స్పందించిన అడిషనల్ కలెక్టర్ ఓసి క్లబ్ ప్రాంతాన్ని సందర్శించి దానిపై వెంటనే చర్యలు తీసుకొని స్వాధీనం చేసుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- మత్స్యకారులను వృద్ధిలోకి తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్
- దుర్గేష్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు



తొర్రూరు జనవరి 02(నిజం చెప్పుతాం)ముదిరాజుల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్ అన్నారుముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దుర్గేష్ ఆధ్వర్యంలో తొర్రూరుతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాలకు చెందిన 1000 మంది ముదిరాజ్ సామాజిక వర్గ నాయకులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని గాంధీ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం డివిజన్ కేంద్రంలో 150 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముదిరాజుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మత్స్య రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. త్వరలోనే పాలకమండలి సైతం ఏర్పాటు అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో చెరువులపై పూర్తి హక్కులు మత్స్యకారులకు ఉండే విధంగా చట్టం తెచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాతనే ముదిరాజుల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ముదిరాజ్ కులస్తులకు చెరు వుల లైసెన్స్, జీవిత బీమా సౌకర్యం కల్పించిన ఘనత సర్కారుకే దక్కు తుందన్నారు.ముదిరాజ్ లు రాజకీయంగా ఎదిగేందుకు మూడు అసెంబ్లీ స్థానాల్లో టిక్కెట్లను కేటాయించారన్నారు.బీఆర్ఎస్ పార్టీ ముదిరాజ్ లను రాజకీయంగా వాడుకొని ఒక్క అసెంబ్లీ సీటును కూడా ఇవ్వకుండా అవమాన పరిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, జెయరాం సర్పంచ్ మారబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, చిన్నగూడూరు సర్పంచ్ బత్యం రమేష్ ముదిరాజ్, సింగారం సర్పంచ్ దొంతరబోయిన నరేష్ ముదిరాజ్, జంగలికొండ సర్పంచ్ గుండెల రేణుక ముదిరాజ్, సూదనపల్లి సర్పంచ్ నీలం వెంకన్న ముదిరాజ్,తోడెలగూడెం సర్పంచ్,కనేగుళ్ల సర్పంచ్ జిల్లా నాయకులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్,తోట రమేష్ ముదిరాజ్,గుండెల యాదగిరి,సింగని అశోక్ ముదిరాజ్,గంగారాబోయిన శ్రీనివాస్,తోట రమేష్ ముదిరాజ్, శీలం సత్యనారాయణ ముదిరాజ్, బీసు మల్లేశం,కుక్కల ఐలయ్య, మల్లం యాకయ్య,కనుకుట్ల నరేష్, జిల్లాలోని 18 మండలాల అధ్యక్షులు,సభ్యులు తదితరులు సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు.

# ఏ ఈ కి వినతి పత్రం అందజేసిన జోగాపూర్ సర్పంచ్ షహనాజ్ -సమీర్

చందుర్తి జనవరి 2(నిజం న్యూస్):చందుర్తి మండలం జోగాపూర్ గ్రామ సర్పంచ్ షాహనాజ్–సమీర్ చందుర్తి ఏ ఈ కి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ షహనాజ్ –సమీర్ మాట్లాడుతూ, జోగాపూర్ గ్రామంలోని కరెంట్ పీడర్స్ ఎక్కువ ఉండడం వల్ల మరిగడ్డ సబ్ స్టేషన్ నుండి జోగాపూర్ మరియు ఎన్గల్ గ్రామానికి ఒక్కటే స్విచ్ ఉండడం తో వర్షాకాలం లో ఇరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని ఈ సమస్య త్వరగా పరిష్కారించాలని జోగాపూర్ గ్రామ ప్రజలందరీ తరుపున కోరుతున్నమని తెలిపారు. అదేవిధంగా జోగాపూర్ గ్రామంలోని శివాజీ విగ్రహం నుంచి (వైకుంఠ ధామం) స్మశాన వాటిక వరకు స్టీట్ లైట్ ఏర్పాటు చేయగలరని తెలిపారు. జోగాపూర్ గ్రామంలో ఎవరైనా మరణిస్తే, అంతిమ సంస్కారాల విషయం లో జాప్యం జరిగితే చీకటి పడుతుంది. ఆ చిమ్మ చీకట్లో స్మశాన వాటిక దగ్గరికి వెళ్లాలంటే సెల్ ఫోన్ లైట్లను ఆధారంగా తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సమస్య తీరాలి అంటే శివాజీ విగ్రహం నుంచి స్మశాన వాటిక వరకు స్టీట్ లైట్స్ ఏర్పాటు చెయ్యగలరాని కోరుకుంటున్నమని అన్నారు. గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద మూడు కరెంట్ స్తంభాలను ఆలయం కు వెళ్లే పాత రహదారి వెంబడా వున్నాయి.ఆ స్తంబాలు కూడా వేరొక చోటికి మార్చాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.